FOR ADS......
ఆకాంక్ష
CONTACT : 8333818121

# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :157 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజిలు : 08, వెల. 5రూ/ మంగళవారం- 27 - జనవరి - 2026

## రూ.400 కోట్లతో తిరుపతి రావాల్సిన కంటైనర్ దోపిడీ... స్పందించిన కర్ణాటక హోంమంత్రి



గోవా-కర్ణాటక సరిహద్దుల్లోని చర్లకొండ మార్గంలో

రూ.400 కోట్లతో తరలిస్తున్న కంటైనర్ దోపిడీ

మహారాష్ట్ర పోలీసులు విచారణ జరుపుతున్నట్లు తెలిపిన హోంమంత్రి

నాసిక్ ప్రాంతంలో కొంతమంది అనుమానితులను అరెస్టు చేసినట్లు వెల్లడి

ఢిల్లి : రూ. 400 కోట్లను తరలిస్తున్న కంటైనర్‌ను దొంగిలించినట్లు మహారాష్ట్ర పోలీసులు తెలిపారని కర్ణాటక హోంమంత్రి జి. పరమేశ్వర పేర్కొన్నారు. గోవా-కర్ణాటక సరిహద్దుల్లోని చర్లకొండ మార్గంలో రూ. 400 కోట్లను తరలిస్తున్న కంటైనర్‌ను దోపిడీ దొంగలు దారి మళ్లించిన వ్యవహారంపై ఆయన స్పందించారు. బాధితులు కర్ణాటక పోలీసులకు ఫిర్యాదు చేస్తే దర్యాప్తు చేయడానికి సిద్ధమని, ఈ ఘటనలో వాస్తవాలు వెలుగు చూస్తాయని ఆయన అన్నారు. కర్ణాటక సరిహద్దుల్లో దోపిడీ జరగగా, మిగతా..2లో

## భారత్‌తో మాది చారిత్రక బంధం




ప్రపంచంలోనే పురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్యాల మధ్య చారిత్రక బంధం ఉందన్న ట్రంప్

భారతీయులకు విషెస్ చెప్పిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో

ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళతామని వెల్లడి

ఢిల్లి : భారత్ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రభుత్వానికి, ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మిగతా..2లో

### వారందరూ దేశానికి
## గట్టి పునాదులు వేశారు




- గాంధీభవన్‌లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు.
- వారందరూ దేశానికి గట్టి పునాదులు వేశారు

### తెలంగాణలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు..
# జాతీయ జెండా ఎగరేసిన గవర్నర్
### తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ సీఎం, మంత్రులు, స్పీకర్
- అసెంబ్లీ, మండలి, సచివాలయంలోనూ రిపబ్లిక్ డే సంబరాలు



హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి అధికారిక కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకలకు మిగతా..2లో

### మున్సిపల్ ఎన్నికల్లో పోటీ
## చేస్తామన్న కోదండరాం




- కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత, అసంతృప్తి ఉంది
- ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళతామన్న కోదండరాం
- కాంగ్రెస్ పార్టీతో పొత్తుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని స్పష్టీకరణ

### ఎర్రకోటలో 'భారత్ పర్వ్ 2026'
### ఈనెల 31 వరకు శకటాల ప్రదర్శన



- జనవరి 26 నుంచి భారత్ పర్వ్ ఉత్సవ్
- ఆరు రోజుల పాటు సాంస్కృతిక, పర్యాటక మహోత్సవం

ఢిల్లి : గణతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా కేంద్ర నిర్వహించే వార్షిక జాతీయ సాంస్కృతిక, పర్యాటక ఉత్సవం మిగతా..2లో

## కర్తవ్యపథ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము

- కర్తవ్యపథ్‌లో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు
- వేడుకలపై పూలవర్షం కురిపించిన 4 ఎంఐ-17 హెలికాప్టర్లు
- పరేడ్‌లో పాల్గొన్న ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక బృందం
- ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థను ప్రదర్శించిన త్రివిధదళాలు




ఢిల్లి : దేశ రక్షణ సామర్థ్యాన్ని, సాంస్కృతిక వైభవాన్ని చాటుతూ 77వ గణతంత్ర వేడుకలు దేశ రాజధాని దిల్లీలో అంబరాన్నంటాయి. కర్తవ్యపథ్‌లో జరిగిన వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. తొలుత రాష్ట్రపతి భవన్ నుంచి విదేశీ అతిథులతో కలిసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంప్రదాయ గుర్రపు బగ్గీలో అశ్విక దళంతో కలిసి కర్తవ్యపథ్‌కు బయలుదేరారు. కర్తవ్య పథక్‌కు చేరుకున్న రాష్ట్రపతికి, విదేశీ అతిథులు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్‌కు ఉపరాష్ట్రపతి, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు స్వాగతం పలికారు. వేదికపైకి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించి

### భారత్ విజయం ప్రపంచాన్ని
# స్థిరంగా మారుస్తుంది'

- గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావడంపై ఉర్సులా కామెంట్స్
- మోదీతో మంగళవారం శిఖరాగ్ర భేటీ-భారత్ ఈయూ వాణిజ్య ఒప్పందంపై కీలక ప్రకటన



ఢిల్లి : భారత్ విజయం ప్రపంచాన్ని మరింత స్థిరంగా, సంపన్నంగా, సురక్షితంగా ఉంచుతుందని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డర్ లేయెన్ వ్యాఖ్యానించారు. దిల్లీలోని కర్తవ్య పథ్‌లో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉర్సులా వాన్ డర్ లేయెన్‌తో పాటు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా కూడా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేడుకల్లో పాల్గొనడం తన జీవితంలో గౌరవకరమైన క్షణమని ఉర్సులా తెలిపారు. మిగతా..2లో

### కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి




- ఆత్మకూరులో నూతనంగా నిర్మించిన లూథరన్ చర్చిని ప్రారంభించిన మంత్రి
- దేవుడు పెట్టే పరీక్షలను జయించే శక్తిని కూడా ఇస్తాడని ఉద్బోధ
- కులమతాలకు అతీతంగా ఐక్యంగా పనిచేసి అభివృద్ధి సాధిద్దామన్న లోకేశ్
- కష్టాల్లో ఉన్న తోటివారికి అండగా నిలవాల్సిన బాధ్యత మనపై ఉందని వ్యాఖ్య

### హార్వర్డ్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం
# మొదలుపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి

హార్వర్డ్ యూనివర్సిటీలో విద్యార్థిగా మారిన సీఎం రేవంత్ రెడ్డి

'లీడర్‌షిప్ ఇన్ 21వ శతాబ్దం' కోర్సులో చేరిక

భారీ హిమపాతం, ప్రతికూల వాతావరణంలోనే తరగతులకు హాజరు

సీఎం అమెరికా పర్యటనపై ప్రతిపక్ష బీజేపీ విమర్శలు

ప్రజా బాధ్యతల కంటే వ్యక్తిగత ఆకాంక్షలకే ప్రాధాన్యతా అని ప్రశ్న




హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలోని ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీలో తన ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. మసాచుసెట్స్‌లోని కేంబ్రిడ్జ్‌లో ఉన్న కెన్నడీ స్కూల్‌లో 'లీడర్‌షిప్ ఇన్ ది 21వ సెంచరీ: కేయాస్, కాన్‌ఫ్లిక్ట్, అండ్ కరేజ్' అనే కోర్సులో ఆయన చేరారు. ఆదివారం స్థానిక కాలమానం ప్రకారం ప్రోగ్రామ్ ఓరియంటేషన్, సహ విద్యార్థుల పరిచయంతో తరగతులు మొదలయ్యాయని ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. సోమవారం ఉదయం 7 గంటల నుంచి

### అమరావతిలో తొలిసారి నిర్వహించిన
## గణతంత్ర వేడుకలు అద్భుతం




- ★ ఈ వేడుకలు రాష్ట్ర భవిష్యత్ లక్ష్యాలకు అద్దం పట్టాయన్న పవన్
- ★ సీఎం చంద్రబాబు నేతృత్వంలో అమరావతి విశ్వనగరం అవుతుందని ఆకాంక్ష
- ★ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన ఉంటుందని హామీ

మొదటి పేజి తరువాయి

## హార్వర్డ్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం మొదలుపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి

సాయంత్రం 6 గంటల వరకు తరగతులు జరుగుతున్నాయి. ఈ సమయంలో సీఎం రేవంత్ రెడ్డి వివిధ తరగతులు, కేస్ స్టడీ అనాలిసిస్, కన్సల్టేటివ్ గ్రూప్ వర్క్‌లో పాల్గొంటున్నారు. ఈ కోర్సులో భాగంగా ఆయన ఇతర విద్యార్థులతో కలిసి అసైన్‌మెంట్లు, హోంవర్క్, గ్రూప్ ప్రాజెక్టులు పూర్తి చేయాల్సి ఉంటుంది. జనవరి 30 వరకు ఈ తరగతులు కొనసాగుతాయి. కోర్సు పూర్తయ్యాక రేవంత్ రెడ్డి హార్వర్డ్ నుంచి సర్టిఫికెట్ అందుకుంటారు. స్వతంత్ర భారత చరిత్రలో ఒక ముఖ్యమంత్రి పదవిలో ఉండగా ఐవీ లీగ్ యూనివర్సిటీలో ఇలాంటి కోర్సులో చేరడం ఇదే తొలిసారని సీఎంవో పేర్కొంది. ఐదు ఖండాలకు చెందిన 20కి పైగా దేశాల నుంచి వచ్చిన వారు ఈ తరగతులకు హాజరవుతున్నారు. మరోవైపు, బోస్టన్ ప్రాంతంలో 'ఫెర్న్' అనే మంచు తుపాను కారణంగా అత్యవసర పరిస్థితి నెలకొంది. రెండు అడుగుల మేర హిమపాతం, మైనస్ 20 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇంతటి ప్రతికూల వాతావరణంలోనూ రేవంత్ రెడ్డి తరగతులకు హాజరవుతున్నారు. గత వారం స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొన్న అనంతరం ఆయన నేరుగా అమెరికా వెళ్లారు. అయితే, సీఎం రేవంత్ రెడ్డి హార్వర్డ్‌లో కోర్సులో చేరడంపై ప్రతిపక్ష బీజేపీ విమర్శలు గుప్పించింది. నాయకత్వం అనేది స్వల్పకాలిక కోర్సుల ద్వారా కాకుండా, పాలన, జవాబుదారీతనం, క్షేత్రస్థాయిలో ఫలితాల ద్వారా నిరూపించుకోవాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి ఎన్.వి. సుభాష్ వ్యాఖ్యానించారు. "ఇలాంటి అకడమిక్ కోర్సులను జీవితంలో ముందే పూర్తి చేయాల్సింది కదా?" అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి అసలైన తరగతి గది ఆయన పాలిస్తున్న రాష్ట్రమే కానీ, విదేశీ క్యాంపస్ కాదని ఎద్దేవా చేశారు. ఈ పర్యటన ప్రజా బాధ్యతల కంటే వ్యక్తిగత ఆకాంక్షలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లుగా ఉందని, దీనికి అవుతున్న ఖర్చుపైనా ఆయన సందేహాలు వ్యక్తం చేశారు.

## అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర వేడుకలు అద్భుతం

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో తొలిసారిగా నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు అద్భుతంగా జరిగాయని, ఈ కార్యక్రమం రాష్ట్ర భవిష్యత్ లక్ష్యాలకు అద్దం పట్టిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభివర్ణించారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఆయన సోమవారం తన స్పందనను తెలియజేశారు. నేలపాడులోని పరేడ్ మైదానంలో జరిగిన ఈ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్నిచ్చిందని పవన్ పేర్కొన్నారు. ప్రదర్శనలో పాల్గొన్న 22 శకటాలు రాష్ట్ర ప్రగతిని చక్కగా ప్రతిబింబించాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అమరావతి సకల సౌకర్యాలతో విశ్వనగరంగా అభివృద్ధి చెందాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు వివరించారు. ఈ వేడుకల వేదికపై నుంచి గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం రాష్ట్ర భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసిందని కొనియాడారు. భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్రాభివృద్ధిని ముందుకు తీసుకువెళతామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తమ కూటమి ప్రభుత్వం వేసే ప్రతి అడుగు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తామన్న కోదండరాం

హైదరాబాద్: తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తి నెలకొన్నాయని అన్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకువెళతానని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. అధికార పార్టీకి తమ నిర్ణయాన్ని తెలియజేశామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల అంశానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీని సంప్రదించామని, ఆ పార్టీ నిర్ణయం కోసం వేచి చూస్తున్నామని ఆయన అన్నారు. తాము మాత్రం పోటీ చేయాలని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డపై ఉందని కోదండరాం అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సింగరేణిని కార్పొరేట్ శక్తుల చేతిలో బందీ కానివ్వబోమని ఉద్ఘాటించారు. తాను కూడా ఫోన్ ట్యాపింగ్ బాధితుడినేనని ఆయన వెల్లడించారు. అక్రమంగా ఫోన్ ట్యాపింగ్ చేసినప్పుడు లేని భయం, విచారణ సమయంలో ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. అమరవీరుల త్యాగంతో సాధించిన తెలంగాణలో ప్రజలు పదేళ్లు అధికారమిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని ఆయన విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం తప్ప ఎవరూ బాగుపడలేదని దుయ్యబట్టారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తెలంగాణ జన సమితి కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడానికి మూడు కారణాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

## వారందరూ దేశానికి గట్టి పునాదులు వేశారు

హైదరాబాద్, జనవరి 26: స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనని పెద్దలు 2014 నుంచి అధికారంలోకి వచ్చారని, వారు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌విమర్శించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ పేరును తొలగించాలని మన్రేగా పథకాన్ని రద్దు చేస్తున్నారని.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రాలు కనిపిస్తాయని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. 2014 వరకు యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను తొలగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని, లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నారని, కులాలు- మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మహేష్ గౌడ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఆర్థిక విధ్వంసం జరిగిందని... సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కుల సర్వేతో యావత్ రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.

## రూ.400 కోట్లతో తిరుపతి రావాల్సిన కంటైనర్ దోపిడీ... స్పందించిన కర్ణాటక హోంమంత్రి

మహారాష్ట్రలోని నాసిక్‌లో కేసు నమోదైంది. కొన్ని రాష్ట్రాల్లో త్వరలో నిర్వహించే అసెంబ్లీ ఎన్నికలకు ఈ డబ్బు కాంగ్రెస్ పార్టీ తరలిస్తోందని బీజేపీ ఆరోపిస్తోంది. అయితే ఈ ఆరోపణలను కాంగ్రెస్ కొట్టి పారేస్తోంది. గుజరాత్, మహారాష్ట్ర, గోవాలలో బీజేపీయే అధికారంలో ఉందని కర్ణాటక కాంగ్రెస్ మంత్రులు గుర్తు చేశారు. కాగా, కర్ణాటక సరిహద్దుల్లో కంటైనర్‌ను దొంగిలించగా, మహారాష్ట్ర పోలీసులు విచారణ జరుపుతున్నారని, దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించినట్లు జి. పరమేశ్వర చెప్పారు. నాసిక్ ప్రాంతంలో కొంతమంది అనుమానితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. దర్యాప్తు పూర్తయిన తర్వాత అన్ని విషయాలు తెలుస్తాయని ఆయన అన్నారు. గోవా-కర్ణాటక సరిహద్దుల్లోని చర్లకొండ మార్గంలో రూ. 400 కోట్లను తరలిస్తున్న కంటైనర్‌ను దోపిడీ దొంగలు దారి మళ్లించారు. ఆ వాహనం గుజరాత్ నుంచి మహారాష్ట్ర, గోవా మీదుగా కర్ణాటకలో ప్రవేశించి తిరుపతికి చేరాల్సి ఉంది. దీనిని ఎవరు దారి మళ్లించారనే అంశంపై మహారాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ జరుపుతోంది.

## భారత్‌తో మాది చారిత్రక బంధం

ప్రపంచంలోనే అత్యంత పురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలుగా అమెరికా, భారత్‌ల మధ్య చారిత్రాత్మక బంధం ఉందని ఆయన కొనియాడారు. సోమవారం ట్రంప్ సందేశాన్ని భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ లో పంచుకుంది. "మీ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమెరికా ప్రజల తరఫున భారత ప్రభుత్వానికి, ప్రజలకు నా హృదయపూర్వక అభినందనలు" అని ట్రంప్ తన సందేశంలో పేర్కొన్నారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా భారత ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఏడాదిలో ఉమ్మడి లక్ష్యాల సాధనకు కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నట్లు ఆయన ఆకాంక్షించారు. "రక్షణ, ఇంధనం, కీలక ఖనిజాలు, అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ రంగాల్లో మన మధ్య బలమైన సహకారం ఉంది. క్వాడ్ వేదికగా బహుళస్థాయి భాగస్వామ్యంతో ఇరు దేశాలకు, ఇండో-పసిఫిక్ ప్రాంతానికి ప్రయోజనం చేకూరుతోంది" అని రూబియో తన ప్రకటనలో వివరించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి, చాటుతూ దేశ రాజధాని ఢిల్లీలో జాతీయ పరేడ్, దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహిస్తారు.

## తెలంగాణలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు.. జాతీయ జెండా ఎగరేసిన గవర్నర్

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరయ్యారు. అంతకుముందు తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలిలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రాష్ట్ర సచివాలయంతో పాటు జిల్లా కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లోనూ రిపబ్లిక్ డే వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను, రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో దేశభక్తి వాతావరణం నెలకొంది.

## కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి

మొదటి పేజీ తరువాయి



అమరావతి : అందరూ ఐక్యంగా, కలిసికట్టుగా పనిచేస్తే మంగళగిరి నియోజకవర్గాన్ని దేశంలోనే ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకోవచ్చని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. సోమవారం నాడు మంగళగిరి పట్టణంలోని ఆత్మకూరులో ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన క్రీస్తు కరుణాలయం (లూథరన్ చర్చి) ప్రతిష్టా మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి నూతన చర్చిని ప్రారంభించడంతో పాటు, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం చర్చి ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "దేవుడు మనకు పరీక్షలు పెడతాడు. కానీ, ఆ పరీక్షలను జయించే శక్తిని కూడా ఆయనే మనకు ప్రసాదిస్తాడు. ఎవరూ ఊహించని విధంగా ఈ మందిరాన్ని పునర్నిర్మించుకోవడం గొప్ప విషయం. కష్టాల్లో ఉన్న మన తోటివారిని ఆదుకోవడం, వారికి అండగా నిలవడం మనందరి బాధ్యత" అని ఉద్బోధించారు. ఏడాదిలోపే చర్చి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్న సంకల్పం నెరవేరిందని, పట్టుదలతో పనిచేసిన పునర్నిర్మాణ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. చేయి చేయి కలిపితే ఏదైనా సాధించవచ్చనడానికి ఈ నిర్మాణమే ఒక ఉదాహరణ అని కొనియాడారు. ఈ మందిర నిర్మాణంలో పాలుపంచుకునే అవకాశం దేవుడు తనకు కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ రోజుల్లో చిన్న చిన్న విషయాలకే యువత, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. "పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇది చాలా బాధాకరం. దేవుడు పెట్టే పరీక్షలను సంకల్ప బలంతో జయించాలి" అని ఆయన హితవు పలికారు. తన రాజకీయ జీవితాన్ని ఉదాహరణగా చూపుతూ, "2019లో మంగళగిరిలో పోటీ చేసి ఓటమి పాలయ్యాను. అయినా నేను భయపడలేదు. మరింత కసితో పనిచేసి ప్రజలకు దగ్గరయ్యాను. ఓటమిని ఒక పరీక్షగా స్వీకరించి ముందుకు సాగాను" అని గుర్తుచేశారు. కులాలు, మతాలు వేరైనా అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతూ కష్టాలను ఎదుర్కొందామని, దేవుడి ఆశీస్సులతో మంగళగిరిని అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, ఏపీఐఐసీ డైరెక్టర్ కనికళ్ల చిరంజీవి, ఏఈఎల్సీ అడ్మినిస్ట్రేటర్ పి.యస్ జోసఫ్, రైట్.రెవరెండ్ డాక్టర్ ఎస్.జే బాబూరావు, రెవరెండ్ డాక్టర్ కొడాలి విజయ్, రెవరెండ్ జే.ఏసురత్నం, సంఘ పెద్దలు, పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి అందరితో కలిసి ఫోటోలు దిగారు.

## 'భారత్ విజయం ప్రపంచాన్ని స్థిరంగా మారుస్తుంది'

మొదటి పేజీ తరువాయి

" భారత్ విజయం ప్రపంచాన్ని మరింత స్థిరంగా మారుస్తుంది. దాని ఫలితాలు మనందరికీ లాభమే" అంటూ ఆమె సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

మోదీతో కీలక భేటీ

మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీతో ఉర్సులా వాన్ డర్ లేయెన్, ఆంటోనియో కోస్టా కలిసి శిఖరాగ్ర స్థాయి చర్చలు జరపనున్నారు. ఈ భేటీలో భారత్ ఈయూ మధ్య దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు తెలిపాయి. ఈ ఒప్పందం కుదిరితే ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలకు కొత్త దిశ లభించనుంది.

మదర్ ఆఫ్ ఆల్ డీల్స్ దిశగా!

ఇటీవల దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో మాట్లాడిన ఉర్సులా, భారత్- ఈయూ ఒప్పందాన్ని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్ గా కొందరు అభివర్ణిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఒప్పందం ద్వారా రెండు బిలియన్ల జనాభా కలిగిన భారీ మార్కెట్ ఏర్పడుతుందని, ఇది ప్రపంచ జీడీపీలో దాదాపు పావు వంతు వాటా కలిగి ఉంటుందని చెప్పారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలతో వ్యాపార సంబంధాలు పెంచుకోవడమే యూరప్ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

భారత్ పాత్రపై ఉర్సులా ప్రశంసలు

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు దిల్లీకి వచ్చే ముందు కూడా భారత్ పై ప్రశంసలు కురిపించారు ఉర్సులా. భారత్ వేగంగా ఎదుగుతున్న దేశంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోందని ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, అభివృద్ధి, అంతర్జాతీయ భాగస్వామ్యాల విషయంలో భారత్ చూపుతున్న నాయకత్వం ప్రశంసనీయం అన్నారు. ప్రపంచ స్థిరత్వానికి భారత్ శక్తిమంతమైన భాగస్వామిగా మారిందని ఆమె వ్యాఖ్యానించారు.

భారత్- ఈయూ వాణిజ్య సంబంధాలు

ప్రస్తుతం యూరోపియన్ యూనియన్ భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. 202324 ఆర్థిక సంవత్సరంలో ఇరు పక్షాల మధ్య సరుకుల వాణిజ్యం 135 బిలియన్ డాలర్లకు చేరింది. 2007లో ప్రారంభమైన ఈ ఒప్పంద చర్చలు 2013లో నిలిచిపోయాయి. అనంతరం 2022లో మళ్లీ ప్రారంభమయ్యాయి. ఇప్పుడు చివరి దశకు చేరుకున్నాయని అధికారులు చెబుతున్నారు.

కార్లపై సుంకాల తగ్గింపు ప్రతిపాదన

ఈ ఒప్పందంలో భాగంగా యూరోపియన్ యూనియన్ నుంచి దిగుమతి చేసే కార్లపై భారత్ భారీగా సుంకాలు తగ్గించే అవకాశం ఉంది. ప్రస్తుతం 110 శాతం వరకు ఉన్న దిగుమతి సుంకాలను 40 శాతానికి తగ్గించే ప్రతిపాదనపై చర్చలు జరుగుతున్నాయి. మొదటి దశలో 15 వేల యూరోలకుపైగా ధర ఉన్న పరిమిత సంఖ్యలో కార్లపై పన్ను తగ్గింపులు అమలు చేయనున్నారు. క్రమంగా వీటిని 10 శాతం వరకు తగ్గించే యోచన ఉంది.

యూరోపియన్ కార్లకు భారత్ మార్కెట్

ఈ మార్పులతో వోక్స్‌వాగన్, మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ వంటి యూరోపియన్ కార్ల కంపెనీలకు భారత్ మార్కెట్ మరింత సులభమవుతుంది. ఆటోమొబైల్ రంగంతో పాటు ఐటీ, ఫార్మా, పునరుత్పాదక శక్తి వంటి రంగాల్లోనూ పెట్టుబడులు పెరిగే అవకాశం ఉంది. ఒప్పందం కుదిరితే భారత్‌ఈయూ మధ్య వ్యాపారం మాత్రమే కాదు, రాజకీయ, వ్యూహాత్మక భాగస్వామ్యాలు కూడా మరింత బలోపేతం కానున్నాయి. గ్లోబల్ స్థాయిలో చైనా, అమెరికాతో పోటీ పడే శక్తివంతమైన ఆర్థిక బ్లాక్‌గా భాగస్వామ్యం నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## కర్తవ్యపథ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము

మొదటి పేజీ తరువాయి

వందనం సమర్పించారు. వెంటనే సైనికులు గౌరవ సూచకంగా శతఘ్నులు పేల్చారు.

### శుభాంశుశుక్లాకు అశోకచక్ర పురస్కారం ప్రదానం చేసిన రాష్ట్రపతి

అనంతరం రోదసీ యాత్ర చేసిన గ్రూప్ కెప్టెన్ శుభాంసు శుక్లాకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము అశోక్ చక్రను ప్రదానం చేశారు. తర్వాత జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో మొదట కళాకారులు తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ సహా వివిధ రాష్ట్రాల కళాకారులు తమ వాద్య పరికరాలతో వన్ ఇండియా స్ఫూర్తిని చాటారు. నాలుగు 17 హెలికాప్టర్లు సభికులపై పూల వర్షం కురిపించాయి. సైన్యంలో వివిధ విభాగాలకు నాయకత్వం వహిస్తున్నసైనిక ఉన్నతాధికారులు రాష్ట్రపతికి వందనం సమర్పించారు. అనంతరం యూరోపియన్ యూనియన్‌కు చెందిన సైనికులు కర్నల్ ఫ్రెడరిక్ సైమన్ నేతృత్వంలో వందనం సమర్పించారు. తర్వాత భారత సైనిక సామర్థ్యాన్ని చాటుతూ జరిగిన పరేడ్ ఆద్యంతం ఆకట్టుకుంది. ఆశ్విక దళం తర్వాత వివిధ ఆయుధాలను ప్రదర్శించారు. ఇదే సమయంలో మూడు ధ్రువ్ హెలికాప్టర్లు ఆపరేషన్ సిందూర్ జెండాను ప్రదర్శించాయి. ఒక పక్క టీ-90 అర్జున యుద్ధ ట్యాంకులు, టీ-90 భీష్మ యుద్ధ ట్యాంకులు పరేడ్‌లో ప్రదర్శనకు రాగా అదే సమయంలో గగన తలంలో అపాచీ హెలికాప్టర్లు దూసుకెళ్లాయి. బీఎంపీ-3 ఇన్‌ఫాంట్రీ యుద్ధ వాహనం, నాగ్ మిసైల్ వ్యవస్థను ప్రదర్శించారు. అన్ని రకాల ఉపరితలాలపైనా ప్రయాణించే వాహనాలు, మనుషులు లేకుండానే నియంత్రించే యుద్ధ వాహనాలను ప్రదర్శించారు. పైలెట్లు అవసరం లేకుండానే లక్ష్యాలను కచ్చితంగా మానవ రహిత విమానాలైన దివ్యాస్త్ర, శక్తిబాన్‌లు ఆకట్టుకున్నాయి. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారైన ధనుష్, అమోఘ్ గన్ వ్యవస్థలు పరేడ్‌లో పాల్గొన్నాయి. 52 కాలిబర్ ఆర్టిలరీ గన్స్, దేశ రక్షణకే తలమానికమైన బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థ, సూర్యాస్త్ర క్షిపణి వ్యవస్థలు ఆకట్టుకున్నాయి. శత్రులక్ష్యాలను ఛేదించడమే కాకుండా ప్రత్యర్థులు ప్రయోగించే ఆయుధాలను నిర్వీర్యం చేసే శక్తి ఉన్న ఆకాశ్ గగనతల రక్షణ వ్యవస్థ, అభ్ర ఆయుధ వ్యవస్థలను పరేడ్‌లో ప్రదర్శించారు. ఉపరితలం నుంచి గగనతలంలోని లక్ష్యాల కోసం అభివృద్ధి చేసిన మీడియా రేంజ్ మిసైల్ వ్యవస్థ కూడా పరేడ్‌లో పాల్గొంది. భారత సైన్యానికి చెందిన డ్రోన్ శక్తిని ఈగల్ ఆన్ ఆర్మ్ పేరుతో ప్రదర్శించారు.ఆపరేషన్ సిందూర్ సమయంలో త్రివిధ దళాలను సమన్వయ పరిచిన ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్ సెంటర్ నమూనా



ఆకట్టుకుంది.

గణతంత్ర దినోత్సవం వేళ అమరవీరులకు ప్రధాని మోదీ నివాళి

అంతకుముందు గణతంత్ర దినోత్సవం వేళ దేశం కోసం పోరాడిన అమరవీరులకు ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. తొలుత దిల్లీలోని వార్ మెమోరియల్ వద్దకు వెళ్లిన ప్రధానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, త్రివిధ దళాధిపతులు స్వాగతం పలికారు. తర్వాత వార్ మెమోరియల్ వద్దకు చేరుకున్న ప్రధాని మోదీ పుష్పాంజలి సమర్పించారు. దేశం కోసం పోరాడిన వీరులకు, త్రివిధ దళాల అధిపతులతో కలిసి వందనం చేశారు. తర్వాత అక్కడి పుస్తకంలో తన సందేశం రాశారు.

## ఎర్రకోటలో 'భారత్ పర్వ్ 2026' ఈనెల 31 వరకు శకటాల ప్రదర్శన

మొదటి పేజీ తరువాయి

'భారత్ పర్వ్' సోమవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ జనవరి 26 నుంచి 31 వరకు దిల్లీలోని ఎర్రకోట ప్రాంగణంలో జరగనుంది. ఈ మేరకు పర్యాటక మంత్రిత్వ శాఖ తెలిపింది. దీనిని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రారంభించనున్నారు. 'భారత్ పర్వ్ అనేది కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ నిర్వహించే వార్షిక కార్యక్రమం. ఇది భారత్ సాంస్కృతిక, కళాత్మక, వంటకాల, ఆధ్యాత్మిక వారసత్వాన్ని వేడుకగా జరుపుకునేందుకు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. అదే సయమంలో 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్', 'దేఖో అప్నా దేశ్' వంటి జాతీయ కార్యక్రమాలను దీని ద్వారా ప్రమోట్ చేయనున్నారు. సంవత్సరాలుగా ఈ ఉత్సవం భారత వైవిధ్యంలో ఏకత్వాన్ని ప్రతిబింబించే ప్రధాన వేదికగా మారినట్లు ' పర్యాటక మంత్రిత్వ శాఖ తెలిపింది.

### భారత్ పర్వ్ ప్రధాన ఉద్దేశమిదే

భారత విభిన్న సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించడమే ఉత్సవం ప్రధాన ఉద్దేశమని పర్యాటక మంత్రిత్వశాఖ పేర్కొంది. అంతేకాకుండా పర్యాటకాన్ని ప్రోత్సహించడం, కళాకారులను, హస్తకాళలకు ఒక వేదికను కల్పించడం, సాంస్కృతిక భాగస్వామ్యం ద్వారా జాతీయ సమైక్యతను బలోపేతం చేయడమే ఈ ఉత్సవం లక్ష్యమని వివరించింది.

### భారత్ పర్వ్ 2026 ప్రధాన ఆకర్షణలు :



ఈ ఏడాది నిర్వహించనున్న భారత్ పర్వ్ కార్యక్రమంలో కొన్ని ప్రత్యేక ఆకర్షణలుగా నిలవనున్నాయి. 41వ గణతంత్ర దినోత్సవ శకటాల ప్రదర్శన వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు నార్త్ జోన్ కల్చరల్ సెంటర్, సంగీత్ నాటక్ అకాడమీ నుంచి ప్రముఖ కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు సాయుధ దళాలు, పారామిలిటరీలతో 22 బ్యాండ్ల ప్రదర్శనలు దేశీయ వంటకాలను ప్రదర్శించేలా 60 స్టాళ్లతో కూడిన గ్రాండ్ ఫుడ్ కోర్ట్, ప్రత్యక్షంగా వంటల ప్రదర్శనలు రాష్ట్రాలు, కేంద్ర మంత్రిత్వ శాఖలు, 102 హస్తకళలు, చేనేత వస్త్రాల స్టాళ్లు 34 రాష్ట్ర పర్యాటక పెవిలియన్లు, 24 కేంద్ర మంత్రిత్వ శాఖ స్టాళ్లు ఇంటరాక్టివ్ యాక్టివిటీ జోన్ లు, నాటకాల ప్రదర్శన, క్విజ్ పోటీలు , పిల్లలకు సంబంధించిన కార్యక్రమాలు ఇక భారత్ పర్వ్ కార్యక్రమంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, 25కు పైగా కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలు పాల్గొంటున్నాయని పర్యాటక మంత్రిత్వ శాఖ తెలిపింది. అలాగే దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థలు, సంఘాలు పాల్గొననున్నాయని వెల్లడించింది. ప్రవేశ వేళాలు, టిక్కెట్ ధరలు భారత్ ఉత్సవ్ కు ప్రవేశం ఉచితమని పర్యాటక మంత్రిత్వ శాఖ తెలిపింది. అయితే జనవరి 26న మాత్రం సాయంత్రం 5 గంటలకు ప్రారంభమై, రాత్రి 9 గంటలకు ఉంటుందని పేర్కొంది. జనవరి 27 నుంచి 31 వరకు మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమై రాత్రి 9 గంటలకు తెరిచి ఉంటుందని చెప్పింది. స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన, అలాగే ఐక్యత, సాంస్కృతిక గర్వం, మాతృభూమి పట్ల ప్రేమకు ప్రతీక అయిన 'వందేమాతరం'. 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది భారత్ పర్వ్ థీమ్ కూడా సంవిధాన ఆత్మ, భిన్నత్వంలో ఏకత్వం, ప్రజల భాగస్వామ్యం రాజ్యాంగ స్ఫూర్తి ప్రతిబింబిస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

# గుండె ఆరోగ్యం కోసం - ఈ జాగ్రత్తలు తప్పనిసరంటున్న నిపుణులు!

## జీవనశైలి, ఆహారపు అలవాట్లతోనే హృదయం ఆరోగ్యంగా ఉంటుందని సూచన!



ప్రస్తుతం గుండె సంబంధిత సమస్యలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఇందుకు శారీరక శ్రమ లేకపోవడం, జీవనశైలి, ఆహారపు అలవాట్లు, హార్మోన్ల మార్పులే ప్రధాన కారకాలుగా నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో కొన్ని రకాల మార్పులు చేసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుందంటున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

### గుండె ఆరోగ్యం కోసం:

శరీర జీవక్రియను మెరుగుపరచుకోవడానికి, వాపును తగ్గించడానికి, రక్త నాళాలను రక్షించడానికి జీవనశైలి, ఆహారపు మార్పులు చేర్పులు చేసుకోవాలంటున్నారు నిపుణులు.

### ఆహారం:

చిరుతిండ్లు, నూనె సంబంధిత పదార్థాలంటే ఎవరైనా ఇష్టంగా తింటారు. కానీ, వాటిని అమితంగా తీసుకుంటే మాత్రం బరువు పెరుగుతారు. తద్వారా గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందంటున్నారు నిపుణులు. కాబట్టి, ఇలాంటి ఆహార పదార్థాలను మితంగా తీసుకోవడం లేదా వీటికి దూరంగా ఉండటం మంచిదని సూచిస్తున్నారు. ఈ క్రమంలో తక్కువ కార్బోహైడ్రేట్లు కలిగిన 'మెడిటరేనియన్ డైట్' తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. కూరగాయలు, గింజలు, విత్తనాలు, వర్జిన్ ఆలివ్ ఆయిల్, ప్రొటీన్లపై దృష్టి పెట్టాలి. మెడిటరేనియన్ డైట్ పాటించే వ్యక్తులకు రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలు, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు తక్కువగా ఉన్నాయని అధ్యయనం పేర్కొంది.

### వ్యాయామం:

క్రమం తప్పకుండా వర్కవుట్‌ను రొటీన్‌లో భాగం చేసుకోవాలంటున్నారు నిపుణులు. రోజూ కనీసం 7 వేల అడుగులు వేయడం, భోజనం తర్వాత కాసేపు నడవడం, మెట్లెక్కడం లాంటివి చేయాలని సూచిస్తున్నారు. తద్వారా రక్త ప్రసరణ బాగా జరిగి గుండె, ఊపిరితిత్తుల పనితీరు మెరుగుపడుతుందని తెలియజేస్తున్నారు. రోజుకీ 7000 అడుగులు నడవడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం 25 శాతం వరకు తగ్గుతుందని అధ్యయనం పేర్కొంది.

### బరువు అదుపులో :

గుండె ఆరోగ్యంగా ఉండాలంటే బరువును అదుపులో ఉంచుకోవడం కూడా ముఖ్యమంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఎత్తుకు తగ్గ బరువు ఉన్నారో లేదో తెలుసుకోవాలట. అలాగే, బీఎంఐ(దీవీ×) ఎంతో తెలుసుకొని, బరువు పెరగాలా, తగ్గాలా, దానికోసం ఎలాంటి ఆహార నియమాలు పాటించాలి?, ఎలాంటి వ్యాయామాలు చేయాలి? వంటి విషయాలన్నీ తెలుసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. ఇలా బీఎంఐని అదుపులో ఉంచుకోవడం వల్ల గుండె సమస్యలు వచ్చే ప్రమాదం తగ్గుతుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది.

### కదలడం :

శరీరానికి తగిన పని చెప్పకుండా గంటల తరబడి ఒకేచోట కూర్చుండిపోయే వారిలో గుండె జబ్బులు, డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, శరీరానికి తగినంత వ్యాయామం అందేలా జాగ్రత్తపడాలని సూచిస్తున్నారు.

### మానసిక సమస్యలు :

దీర్ఘకాలిక ఒత్తిడి, ఆందోళన సమస్యలు కూడా గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయంటున్నారు నిపుణులు. కాబట్టి, మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి ధ్యానం, యోగా, శ్వాస సంబంధిత వ్యాయామాలు సహకరిస్తాయని సలహా ఇస్తున్నారు. అనేక రకాల మానసిక ఆరోగ్య సమస్యలు గుండె జబ్బులను ప్రభావితం చేస్తాయని ాాఎవతీఅఝఎ ఎఝతీ ాాంంశీఎఋఅశీఅ అధ్యయనం పేర్కొంది.

### వీటిని చెక్ చేసుకుంటూ ఉండటం :

రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు, బీపీ ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలంటున్నారు నిపుణులు. వీటిలో ఏమైనా హెచ్చు తగ్గులుంటే వైద్యులు సలహా మేరకు వాటిని అదుపు చేసుకునే అవకాశం ఉంటుందట.

### నిద్ర :

ప్రతి రోజూ 7 గంటల కంటే తక్కువ నిద్రపోయే పెద్దలు గుండెపోటు, ఉబ్బసం, నిరాశ వంటి ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని అధ్యయనం పేర్కొంది.

### అధిక స్క్రీన్ సమయం :

అధిక స్క్రీన్ సమయం కార్డియోమెటబోలిక్, హృదయ సంబంధ ప్రమాదాలతో సానుకూలంగా ముడిపడి ఉందని చీఫ్ఆశీఋశ్రీ ాఆఎతీఋతీఎ శీట అధ్యయనం పేర్కొంది. ఎందుకంటే ఈ అలవాట్లు ఒకేచోట కూర్చొని ఉండే జీవనశైలికి దారితీస్తాయట. తద్వారా ఒబెసిటీ వచ్చే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. ఇది గుండెకు మంచిది కాదని సూచిస్తున్నారు.

### ధూమపానం :

గొంతు నుంచి లోపలికి వెళ్లిన పొగలో ఉన్న నికోటిన్ రక్త ప్రవాహంలోకి వేగంగా ప్రవేశిస్తుందంటున్నారు నిపుణులు. ఇది జరిగినప్పుడు వెంటనే హృదయ స్పందన రేటు పెరిగిపోతుందని హెచ్చరిస్తున్నారు. గుండె స్పందన రేటు పెరగడంతో, హృదయనాళ వ్యవస్థపై అదనపు ఒత్తిడి పడుతుందని తెలియజేస్తున్నారు. దీంతో రక్తపోటు ప్రమాదం పెరుగుతుందని పేర్కొంటున్నారు. ఈ పరిస్థితి కంటిన్యూగా సాగినప్పుడు గుండెపోటు, పక్షవాతం వంటివి వస్తాయని హెచ్చరిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# టీమ్ఇండియాతోనే శ్రేయస్ అయ్యర్- మిగిలిన రెండు మ్యాచ్‌లకూ తిలక్ వర్మ దూరం!

## భారత్ వర్సెస్ న్యూజిలాండ్ సిరీస్- టీమ్ఇండియా స్క్వాడ్ అప్డేట్- మిగిలిన రెండు మ్యాచ్ లకూ తిలక్ వర్మ దూరం




భారత్‌లో న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లో మిగిలిన రెండు మ్యాచ్‌లకు కూడా శ్రేయస్ అయ్యర్ జట్టుతోనే కొనసాగనున్నాడు. యంగ్ బ్యాటర్ తిలక్ వర్మకు సిరీస్‌కు ముందు సర్జరీ కావడంతో అతడి స్థానంలో తొలి మూడు మ్యాచ్‌లకు అయ్యర్‌ను ఎంపిక చేశారు. అయితే తిలక్ ఇంకా పూర్తిగా ఫిట్ నెస్ సాధించకపోవడంతో మిగిలిన రెండు టీ20లకు కూడా అయ్యర్‌ను కొనసాగిస్తున్నట్లు బీసీసీఐ ప్రకటన విడుదల చేసింది. ఈ సిరీస్‌లో ఇప్పటికే మూడు మ్యాచ్‌లు ముగిశాయి. అయితే తిలక్ స్థానంలో జట్టులోకి వచ్చిన అయ్యర్‌కు ఇప్పటిదాకా తుది జట్టులో చోటు దక్కలేదు. అతడు బెంచ్‌కే పరిమితమయ్యాడు. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనైనా బరిలోకి దిగుతాడో లేదో చూడాలి మరి. ఇక ఈ సిరీస్‌ను భారత్ ఇప్పటికే 3- 0 తేడాతో కైవసం చేసుకుంది. తొలి మూడు మ్యాచ్‌ల్లోనూ ఆధిపత్యం ప్రదర్శించిన టీమ్ఇండియా హ్యాట్రిక్ కొట్టింది. ఇరుజట్ల మధ్య జనవరి 28న నాలుగో టీ20 జరగనుంది. ఈ మ్యాచ్‌కు విశాఖపట్టణం వేదిక కానుంది. కాగా, గతేడాది చివర్లో విజయ్ హజారే మ్యాచ్ ఆడుతుండగా తిలక్ గాయపడ్డాడు. అతడి పొట్ట కింది భాగంలో నొప్పి రావడంతో శస్త్రచికిత్స చేయించుకున్నాడు. అనంతరం అతడు బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కోలుకుంటున్నాడు. ఫిట్‌నెస్ సాధించేందుకు తిలక్ తీవ్రంగా శ్రమిస్తున్నాడు. అయితే ఈనెల 31నాటికి పూర్తి ఫిట్ నెస్ సాధిస్తాడని ఉదయం వార్తలు వచ్చాయి. కానీ అప్పటికి తిలక్ ఫిట్ నెస్ సాధించినా, నేరుగా అతడు టీ20 వరల్డ్ కప్‌లోనే దిగుతాడు. ఫిబ్రవరి 3న ముంబయిలో భారత జట్టుతో కలుస్తాడు. ఫిబ్రవరి 4న డీ.వై.పాటిల్ స్టేడియంలో సౌతాఫ్రికాతో జరిగే వార్మప్ మ్యాచ్‌లో ఆడుతాడు. మిగిలిన రెండు టీ20లకు భారత్ జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్, హార్దిక్ పాండ్య, శివమ్ దూబే, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), రింకు సింగ్, జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, ఇషాన్ కిషన్, రవి బిష్ణోయ్

### సుందర్ మరో రెండు వారాలు!

ఇటీవల వడోదర వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో పక్కటెముకల గాయం కారణంగా ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ మిగిలిన వన్డేలు, టీ20 సిరీస్‌కు దూరమయ్యాడు. అయితే అతడికి ఇంకా రెండు వారాల విశ్రాంతి అవసరమని సమాచారం. అయితే భారత్ ఇప్పటికే ప్రకటించిన టీ20 వరల్డ్ కప్ జట్టులో సుందర్ ఉన్నాడు. కానీ సుందర్ కోలుకోడానికి సమయం పడితే ఎవరితో ఆ స్థానాన్ని రిప్లేస్ చేస్తారని ఆసక్తిగా ఉంది. అయితే లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ ప్రస్తుతం టీమ్ఇండియాకు బ్యాకప్ స్పిన్నర్‌గా ఉన్నాడు. వచ్చే నెల 7 నుంచి టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. భారత్, శ్రీలంక సంయుక్త వేదికలుగా ఈ టోర్నీ జరగనుంది. టీమ్ఇండియా వరల్డ్ కప్ జట్టు : అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), సంజు శాంసన్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబె, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), రింకు సింగ్, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, ఇషాన్ కిషన్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి

# మీ పార్ట్‌నర్ చెప్పే అబద్ధాలను ఈ చిట్కాలతో ఈజీగా కనిపెట్టేయండి!

## మీ పార్ట్‌నర్ చెప్పే అబద్ధాలను ఈ చిట్కాలతో ఈజీగా కనిపెట్టొచ్చని నిపుణులు చెబుతున్నారు. మరి అవేంటో మీరు తెలుసుకోండి.



ఏ సంబంధానికైనా నమ్మకమే బలమైన పునాది. ముఖ్యంగా భార్యాభర్తలు, లవర్స్, స్నేహితుల మధ్య అబద్ధాలు అనేవి ఒక చెదపురుగు లాంటివి. చిన్నదైనా, పెద్దదైనా అబద్ధం వల్ల కలిగే పరిణామాలు రిలేషన్‌పై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతాయి. ఒకసారి అబద్ధం చెప్పి దొరికిపోతే ఆ తర్వాత మీరు నిజం చెప్పినా భాగస్వామి నమ్మలేని పరిస్థితి ఏర్పడుతుంది. మళ్ళీ అబద్ధం చెబుతున్నారేమో? అనే అనుమానం ప్రతి విషయంలోనూ వెంటాడుతుంది. మీ పట్ల రెస్పెక్ట్ తగ్గిపోతుంది. పరస్పర గౌరవం లేని చోట ప్రేమ నిలబడటం కష్టం. కమ్యూనికేషన్ గ్యాప్ పెరగడంతోపాటు మానసిక ఒత్తిడి, ఆందోళనకు గురవుతుంటారు. దొరికిపోతానేమో అనే భయంతో ఎల్లప్పుడూ ఒత్తిడిలో ఉంటారు. మోసపోయిన వ్యక్తికి విషయం తెలిసినప్పుడు తీవ్రమైన మానసిక వేదన, డిప్రెషన్ కలిగే అవకాశం ఉంటుంది. అందుకే అబద్ధాలు ఆడకూడదని, ఒకవేళ మనల్ని అబద్ధాలు నిరంతరం మోసం చేయాలని చూస్తున్న వ్యక్తులను ఈ చిట్కాలతో ఈజీగా గుర్తించి దూరం పెట్టాలని నిపుణులు చెబుతున్నారు.

### పదే పదే అక్కడ తాకడం..

అబద్ధం చెప్పే వ్యక్తులు మన కళ్లలోకి కళ్లుపెట్టి చూడలేరు. సూటిగా మాట్లాడాలంటే కష్టంగా ఫీల్ అవుతారు. డిస్టెన్స్ మెయింటెన్ చేస్తారు. సాధారణ రోజుల్లో కంటే అబద్ధాలు చెప్పినప్పుడు వారి ముఖంలో నిజాయితీ కనిపించదు. అడిగిన ప్రశ్నకు నేరుగా సమాధానం చెప్పలేరు. అదే ప్రశ్నను మళ్లీ మళ్లీ అడుగుతుంటారు. అబద్ధం చెప్పడం వల్ల అసౌకర్యంగా ఫీల్ అవుతుంటారు. ముక్కును పదే పదే తాకడం, నోరు చేతులతో కప్పుకోవడం, మెడను చేతులతో బంధించడం, కూర్చున్నప్పుడు నిరంతరం కదలడం వంటివి చేస్తుంటారట. అడిగిన విషయం గురించి స్పష్టమైన సమాధానం చెప్పకుండా అతిగా వివరిస్తారు. అనవసరమైన విషయాలు ప్రస్తావిస్తుంటారు. లేదంటే ఏదో ఒక కొత్త కథ చెప్పేందుకు ప్రయత్నిస్తారు. అబద్ధాలు చెప్పే పార్ట్ నర్ తరచూ ఫోన్ పాస్‌వర్డ్ మార్చేస్తుంటారు. మొబైల్ స్క్రీన్ మీకు ఇతరులకు కనపించకుండా దాచుకుంటారు. సాధారణ కాల్ వచ్చినా దూరంగా వెళ్లి మాట్లాడుతుంటారని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు.

### ఎలా డీల్ చేయాలి

ఇలాంటి సంకేతాలు కనిపిస్తే వెంటనే వారితో ప్రశాంతంగా మాట్లాడండి. వారి సందేహాలను పరిష్కరించండి. ఎందుకు అబద్ధం చెబుతున్నారో అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. మిమ్మల్ని ఇంప్రెస్ చేయడానికో లేదా తక్కువ అయిపోతామనే భయంతో చెబుతున్నారా? అలవాటుగా చెబుతున్నారా? గుర్తించండి. మిమ్మల్ని తప్పుదోవ పట్టించి మెప్పు పొందాలని చూసేవారిని సున్నితంగా మందలించి రిలేషన్స్ మధ్య విలువను తెలియజేయండి. ఏ బంధమైనా పరస్పర గౌరవం, నమ్మకం మీద ఆధారపడి ఉంటుందని, ఆ పునాదే లేనప్పుడు బంధాన్ని మోయడం భారంగా ఉంటుందని అర్థం చేయించాలని మానసిక నిపుణులు సూచిస్తున్నారు.

# ఆధార్ కార్డ్ వినియోగదారులకు బిగ్ అలర్ట్..

## జనవరి 28 నుంచి కొత్త యాప్.. పూర్తిగా మారనున్న రూల్స్..




ఆధార్ కార్డు సేవలను సులభతరం చేసేందుకు యూఐడీఏఐ ఎప్పటికప్పుడు కొత్త సౌకర్యాలను అందుబాటులోకి తెస్తోంది. వినియోగదారుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ ఆధార్ కార్డ్‌ను సురక్షితంగా, దుర్వినియోగం కాకుండా వాడుకునేందుకు వీలుగా నూతన మార్పులు తీసుకొస్తుంది. ప్రతీ దానికి ఆధార్ కార్డు అవసరం కావడంతో ఎప్పుడు జేబులో పెట్టుకుని తిరగాల్సి ఉంటుంది. అలాగే వేర్వేరు పనుల కోసం జిరాక్స్ కాపీలు ఇవ్వడం వల్ల వాటిని దుర్వినియోగం చేసే అవకాశం కూడా ఉంటుంది. దీనికి చెక్ పెట్టేందుకు యూఐడీఏఐ కొత్త యాప్‌ను తీసుకొస్తుంది. ఈ యాప్ అందుబాటులోకి వస్తే మీకు ఫిజికల్ కార్డుల అవసరం ఉండదు. కేవలం యాప్ ద్వారానే పేపర్ లెస్ విధానం ద్వారా ఆధార్ వెరిఫికేషన్ చేసుకోవచ్చు.

### జనవరి 28న కొత్త యాప్ లాంచ్

జనవరి 28వ తేదీన కొత్త ఆధార్ యాప్‌ను ప్రారంభించనున్నట్లు యూఐడీఏఐ వెల్లడించింది. ఈ యాప్ ద్వారా ఏదైనా వెరిఫికేషన్ కోసం అవసరమైన వివరాలను మాత్రమే ఇతరులతో పంచుకోవచ్చు. ఫిజికల్ కార్డుతో పని లేకుండా ధృవీకరణ కోసం అవసరమైన ఆధార్ వివరాలను మాత్రమే షేర్ చేయవచ్చు. ఇక హోటల్‌లో రూమ్ తీసుకోవాలంటే ఆధార్ కార్డు అడుగుతారు. ఇప్పటివరకు హోటల్ సిబ్బంది కస్టమర్ ఆధార్ జిరాక్స్ తీసుకునేవారు. కానీ ఇప్పటినుంచి ఆ అవసరం లేదు. ఈ యాప్ ద్వారా డిజిటల్‌గా వివరాలు పంచుకోవచ్చు.

### యాప్ వల్ల ప్రయోజనాలు

-జిరాక్స్‌ల వల్ల జరిగే ఆధార్ దుర్వినియోగానికి చెక్ పడనుంది -పర్సులో ఆధార్ కార్డును క్యారీ చేయాల్సిన అవసరం ఉండదు -డిజిటల్‌గా ఆధార్ వెరిఫికేషన్ పూర్తి చేయవచ్చు -అవసరమైన ఆధార్ వివరాలు మాత్రమే ఇతరులతో షేర్ చేసుకోవచ్చు -వ్యక్తిగత వివరాలు అనవసరంగా బహిర్గతం కాకుండా గుర్తింపు ధృవీకరణ పూర్తి చేయవచ్చు

### పూర్తి స్థాయి వెర్షన్ ప్రారంభం

గతంలోనే ఆధార్ పేరుతో ఈ కొత్త యాప్ తీసుకురాగా.. ఇప్పుడు పూర్తి స్థాయి వెర్షన్‌ను జనవరి 28న యూఐడీఏఐ లాంచ్ చేయనుంది. గతంలో వచ్చిన యాప్‌లో కుటుంబసభ్యుల ఆధార్ వివరాలు అన్నీ ఒకేచోట భద్రపర్చుకోవడంతో పాటు యాప్ ఓపెన్ చేయగానే మీ ఆధార్ కార్డు కనిపించేలా ఫీచర్ తీసుకొచ్చింది. అలాగే బయోమెట్రిక్ వివరాలు లాక్ చేసుకోవడంతో పాటు ఇంటర్నెట్ లేకుండా ఆధార్ వివరాలు యాక్సెస్ చేసేలా వెసులుబాటు కల్పించింది. ఇక భౌతిక ఆధార్ కార్డు అవసరం లేకుండా సురక్షితంగా, సులభంగా ఆధార్ వివరాలను పంచుకునే వీలు కల్పిస్తోంది. ఇప్పుడు ఈ యాప్‌లో మరిన్ని ఫీచర్లు జోడించి పూర్తి స్థాయి వెర్షన్‌ను త్వరలో యూఐడీఏఐ అందుబాటులోకి తెస్తోంది.

# ప్రతి విషయాన్ని వెంటనే మర్చిపోతున్నారా..

## ఈ 5 అలవాట్లను పాటిస్తే తిరుగే ఉండదు..

మారుతున్న లైఫ్‌స్టైల్, పని ఒత్తిడి కారణంగా ప్రస్తుతం చాలా మంది అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. వాటిలో మతిమరుపు, మెదడుపనితీరు నెమ్మదించడం. ఈ సమస్యను పరిష్కరించుకోవడానికి చాలా మంది అనేక హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతుంటారు. కానీ దీని వల్ల పూర్తి పరిష్కారాన్ని పొందలేరు. అయితే మన రోజువారి జీవనశైలిలో కొన్ని అలవాట్లు అలవర్చుకోవడం ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చు డాక్టర్ బిప్లాబ్ దాస్ చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందాం పదండి.

### వ్యాయామం:

ఈ కొన్ని చిన్న చిన్న అలవాట్ల కారణంగానే నా జీవితంలో మెదడు పనితీరును మెరుగుపర్చుకున్నానని డాక్టర్ చెబుతున్నారు. అందులో మొదటి వ్యాయామం. వర్కౌట్స్ చేయడం అనేది కేవలం కండరాల పెరుగుదలకు, బరువు తగ్గడమే కాకుండా మెదడుకు రక్త ప్రవాహాన్ని పెంచుతుంది. దీని వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతంది. అలాగే కొత్త నాడీ కనెక్షన్‌లను పెంచడంలో సహాయపడుతుంది. కాబట్టి క్రమం తప్పకుండా వ్యాయామం, రన్నింగ్, ద్యానం, యోగా వంటి సాధనాలతో మీ మెదడు పనితీరుతో పాటు దాని వృద్యాప్యాన్ని కూడా తగ్గించుకోవచ్చు.

### వ్యాయామం:

ఈ కొన్ని చిన్న చిన్న అలవాట్ల కారణంగానే నా జీవితంలో మెదడు పనితీరును మెరుగుపర్చుకున్నానని డాక్టర్ చెబుతున్నారు. అందులో మొదటి వ్యాయామం. వర్కౌట్స్ చేయడం అనేది కేవలం కండరాల పెరుగుదలకు, బరువు తగ్గడమే కాకుండా మెదడుకు రక్త ప్రవాహాన్ని పెంచుతుంది. దీని వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతంది. అలాగే కొత్త నాడీ కనెక్షన్‌లను పెంచడంలో సహాయపడుతుంది. కాబట్టి క్రమం తప్పకుండా వ్యాయామం, రన్నింగ్, ద్యానం, యోగా వంటి సాధనాలతో మీ మెదడు పనితీరుతో పాటు దాని వృద్యాప్యాన్ని కూడా తగ్గించుకోవచ్చు.

### సరైన నిద్ర:

నిద్ర అనేది కేవలం సోమరితనం కాదని.. ఇది మెదడు పనితీరును మెరుగుపర్చడంలో అద్భుతంగా పనిచేస్తుందని ఆయన చెబుతున్నారు. మనం నిద్రపోయేప్పుడు మన మనస్సులోని చెడు ఆలోచనలను మెదడు తొలగిస్తుందని..జ్ఞాపకాలను ఏకీకృతం చేస్తుంది. భావోద్వేగ నియంత్రణను రీసెట్ చేస్తుందన్నారు. దీని వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుందననారు. అందుకే రోజుకూ 7-8గంటల సరైన నిద్ర అవసరమని చెబుతున్నారు.

### సరైన నిద్ర:

నిద్ర అనేది కేవలం సోమరితనం కాదని.. ఇది మెదడు పనితీరును మెరుగుపర్చడంలో అద్భుతంగా పనిచేస్తుందని ఆయన చెబుతున్నారు. మనం నిద్రపోయేప్పుడు మన మనస్సులోని చెడు ఆలోచనలను మెదడు తొలగిస్తుందని..జ్ఞాపకాలను ఏకీకృతం చేస్తుంది. భావోద్వేగ నియంత్రణను రీసెట్ చేస్తుందన్నారు. దీని వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుందననారు. అందుకే రోజుకూ 7-8గంటల సరైన నిద్ర అవసరమని చెబుతున్నారు.

### కొత్త విషయాలను తెలుసుకోవడం:

చాలా మంది ఏదైనా క్షమైన విషయాన్ని నేర్చుకోవడానికి వెనకాడుతారు. కానీ అలాంటి వాటిని సాధించేందుకు శ్రమించడం,కొత్త నైపుణ్యం, కొత్త భాష, తెలియని అంశాలు నేర్చుకోవడం ద్వారా మెదడు పనితీరు మెరుగుపడుతుందని ఆయన చెబుతున్నారు. అలాగే మీరు రోజుచేసే పనుల్లో కూడా కొత్త దనాన్ని వెతుక్కోవడం వల్ల మీరు మెదడు పనితీరును మెరుగుపర్చుకోవచ్చు.

### కొత్త విషయాలను తెలుసుకోవడం:

చాలా మంది ఏదైనా క్షమైన విషయాన్ని నేర్చుకోవడానికి వెనకాడుతారు. కానీ అలాంటి వాటిని సాధించేందుకు శ్రమించడం,కొత్త నైపుణ్యం, కొత్త భాష, తెలియని అంశాలు నేర్చుకోవడం ద్వారా మెదడు పనితీరు మెరుగుపడుతుందని ఆయన చెబుతున్నారు. అలాగే మీరు రోజుచేసే పనుల్లో కూడా కొత్త దనాన్ని వెతుక్కోవడం వల్ల మీరు మెదడు పనితీరును మెరుగుపర్చుకోవచ్చు.

### సరైన ఆహారం:

మనం తీసుకునే ఆహారం మన మొత్తం ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపుతుంది. కాబట్టి మనం సరైన ఆహారం తీసుకోవచ్చడం చాలా ముఖ్యం. ముఖ్యంగా మెదడు పనితీరుకు మెరుపర్చడంలో కీలక పాత్ర పోషించే కూరగాయలు, పండ్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, గింజలు, చేపలు, నీరు తీసుకోవడం మంచింది. అలాగే ఎక్కువ ప్రాసెస్ చేసి ఆహారాలకు దూరంగా ఉండాలి. పోషకాలు ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకోవడం వల్ల మీ మెదడుకు పోషకాలు అంది అది యాక్టీవ్‌గా పనిచేస్తుంది.

### సరైన ఆహారం:

మనం తీసుకునే ఆహారం మన మొత్తం ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపుతుంది. కాబట్టి మనం సరైన ఆహారం తీసుకోవచ్చడం చాలా ముఖ్యం. ముఖ్యంగా మెదడు పనితీరుకు మెరుపర్చడంలో కీలక పాత్ర పోషించే కూరగాయలు, పండ్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, గింజలు, చేపలు, నీరు తీసుకోవడం మంచింది. అలాగే ఎక్కువ ప్రాసెస్ చేసి ఆహారాలకు దూరంగా ఉండాలి. పోషకాలు ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకోవడం వల్ల మీ మెదడుకు పోషకాలు అంది అది యాక్టీవ్‌గా పనిచేస్తుంది.

### మనఃశాంతి:

ప్రస్తుతం రోజులో ప్రతి ఒక్కరికి పని ఒత్తడి పెరిగింది. దీర్ఘకాలిక ఒత్తిడి అనేది అన్నింటికంటే వేగంగా మెదడు పనితీరును దెబ్బతీస్తుంది. కాబట్టి మీరు వీలైనంత వరకు మానసికంగా ఆనందంగా ఉండేందుకు ప్రయత్నించండి. ఒత్తిడి తగ్గించే అలవాట్లను అవర్చుకోండి. అంటే మ్యూజిక్ వినడం, వ్యాయామం, యోగా, దాన్యం, ఒంటరిగా చిన్న నడకలు చేయడం వంటివి నా నాడీ వ్యవస్థను ప్రశాంతపరుస్తాయి. ప్రశాంతమైన మెదడు ఆరోగ్యకరమైన మెదడు, వృద్ధాప్యం విషయానికి వస్తే భావోద్వేగ నియంత్రణ జ్ఞాపకశక్తి వలె అంతే ముఖ్యమైనది.

## నీరుకుళ్ల సర్పంచ్ జీతంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు అందజేత....



సుల్తానాబాద్/**ఆకాంక్ష జనవరి 26:** నీరుకుళ్ల సర్పంచ్ జీతంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ సుల్తానాబాద్, జనవరి 26: పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని నీరుకుల్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక కానుకగా సర్పంచ్ కాంపల్లి సతీష్ కుమార్ తన ఐదేళ్ల జీతాన్ని వినియోగించి రూ.25,000 విలువైన స్పోర్ట్స్ దుస్తులను అందజేశారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ దాసరి సతీష్, హెడ్ మాస్టర్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సర్పంచ్ కాంపల్లి సతీష్ మాట్లాడుతూ, "ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని మెరుగుపరచడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టాను. విద్యార్థుల అభివృద్ధి, స్కూల్ రుణిత వాతావరణం కోసం కొనసాగింపు కృషి చేస్తానని తెలిపారు. వీటితోపాటు, సర్పంచ్ గారు సమకాలీనంగా గ్రామంలోని ఇతర పాఠశాలల అభివృద్ధికి కూడా ప్రోత్సాహకంగా ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు తమ స్పోర్ట్స్ దుస్తులను అందుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, గ్రామస్తులు కూడా సర్పంచ్ యొక్క ఈ ప్రయాణాన్ని ప్రశంసిస్తూ, గ్రామ పాఠశాలలకు మరింత మద్దతు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకి సమగ్రమైన విద్యా, క్రీడా వాతావరణాన్ని అందించాలన్న సంకల్పాన్ని స్థానికులు కొనసాగే అవకాశం వచ్చింది

## పెద్దమ్మ పల్లెలో స్మశాన వాటిక ఏర్పాటు కోసం గ్రామస్తుల వినతిపత్రం....



చిగురుమామిడి/**ఆకాంక్ష జనవరి 26:** చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామానికి చెందిన పెద్దమ్మ పల్లె గ్రామస్తులు సోమవారం సర్పంచ్ అల్లెపు సంపత్, ఉపసర్పంచ్ బిల్లా సంతోష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అజయ్ కుమార్ ను సమక్షించి వినతిపత్రం అందజేశారు. గ్రామస్తులు తెలిపారు, రేకొండలో తాటి వనం వద్ద ఉన్న స్మశాన వాటిక ప్రజలకు సుమారు మూడు కిలో మీటర్ల దూరం ఉండడం వలన మృతదేహాలను మరణించిన వ్యక్తుల ఇంటికి సమీపంలో తీసుకెళ్ళడం కష్టతరమవుతుందని. అందువల్ల పెద్దమ్మ పల్లెలో సబ్ స్టేషన్ సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ ను తొలగించి, ఆ ప్రదేశంలో స్మశాన వాటికను నిర్మించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వినతి పత్రంలో గ్రామ నాయకులు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి, వార్డు సభ్యులు కంప అశోక్, జినుకల అజయ్, చెంచల నాగరాజు, బోయిని అనిల్, సొసైటీ అధ్యక్షుడు మండల కొమురయ్య తదితరులు సంతకం చేశారు. గ్రామస్తుల వినతిని పంచాయతీ అధికారులు పరిశీలించి, సమీప భవిష్యత్తులో స్మశాన వాటిక నిర్మాణానికి ఏర్పాట్లు చేయనున్నారని స్థానిక వర్గాలు సమాచారం ఇచ్చాయి

## అంబేద్కర్ విగ్రహ భూమి పూజ...



కమాన్ పూర్/**ఆకాంక్ష జనవరి 26:** కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ ఘనంగా నిర్వహించబడింది. గ్రామ సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ముత్యం శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జంగిలి రాజు, ఎండి సుల్తాన్, బూత గద్దల పూజిత,కొయ్యడ కుమార్, పులిపాక మండయ్య, బాద్రపు మంజుల, కుందారపు కవిత, కొండి అనిల్, మీరాల రాజ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ ముందు ఏర్పాటు చేయబోయే అంబేద్కర్ విగ్రహం కోసం పొడవు ఐదున్నర పీట్లు, వెడల్పు ఐదు పీట్లు చొప్పున స్థలం కేటాయిస్తూ గ్రామ పంచాయతీ పాలక వర్గం తీర్మానం చేసింది. ఈ భూమి పూజ కార్యక్రమం స్థానికులలో స్ఫూర్తి, ఆనందం కలిగించిందని తెలిపారు. ఈ సందర్భంగా రొంపికుంట గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసింది. నూతన కమిటీలో గౌరవ అధ్యక్షులుగా పులిపాక మొండయ్య, పులిపాక బొందాలు, అధ్యక్షుడిగా పులిపాక శంకరయ్య, ఉపాధ్యక్షులుగా పులిపాక మల్లయ్య, పులిపాక శంకర్, కాలెగూర తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా గొట్టే నర్సయ్య, సంయుక్త కార్యదర్శిగా గజ్జెల్లి సురేష్, ఆర్గనైజర్ గా బూడిద అనిల్, సహాయ ఆర్గనైజర్లుగా పులిపాక రాయమల్లు, పులిపాక మల్లేష్, కోశాధికారిగా పులిపాక లింగయ్య, కార్యవర్గ సభ్యులుగా పులిపాక కొమురయ్య, పులిపాక రాజేశం, కల్లేపెల్లి రాకేష్, గొట్టే శ్రావణ్, పులిపాక రమేష్, పులిపాక నగేష్, కలెగూర సది, గజ్జెల సంపత్‌లను ఎన్నుకున్నారు. కమిటీ నియామకం ద్వారా గ్రామ యువతకు సమగ్ర సౌహార్దం, సామాజిక చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## గుండోజ్ గంగారాజుకు శివసేనా యూత్ ఆర్థిక సాయం....



సారంగాపూర్/**ఆకాంక్ష జనవరి 26:** సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామానికి చెందిన గుండోజ్ గంగారాజు మెదడు సంబంధిత గంభీర వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన గంగారాజు కుటుంబం వైద్య ఖర్చుల భారం తీసుకోలేక ఇబ్బందుల్లో పడింది. వైద్య ఖర్చులు లక్షలలో తీరవలసిన పరిస్థితిలో, గ్రామంలోని పలువురు ధనికులు తమ వంతుగా గంగారాజుకు శస్త్ర చికిత్సకు అవసరమైన ఆర్థిక సాయం అందించారు. ఆ దాతృత్వానికి తోడుగా, గ్రామంలోని శివసేనా యూత్ సభ్యులు మానవతా ధృక్పథంతో ముందుకు వచ్చి బాధిత కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్థులు శివసేనా యూత్ సభ్యులను అభినందించి ధన్యవాదాలు తెలిపారు. గ్రామ సమాజంలో మానవత్వానికి ఊహించని కృషి అని వారు పేర్కొన్నారు.

# అమ్మపల్లి ఆలయంలో ఫొటో షూట్ నిషేధం కోసం గ్రామస్తుల ఆందోళన...



హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 26:** దాదాపు 400 సంవత్సరాల చరిత్ర గల అమ్మపల్లి ఆలయంలో ప్రీ వెడ్డింగ్ షూట్‌లకు అనుమతి ఇవ్వడంపై గ్రామస్థుల ఆందోళన సోమవారం కొనసాగింది. నర్ఖూడ గ్రామస్థులు ఆలయం ఎదుట జనం సమూహంగా చేరి ఫొటో షూట్‌లను పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ, ఆలయానికి వచ్చిన భక్తులు శాంతిగా పూజలో పాల్గొనలేకపోవడం, ఆలయంలో అసభ్యమైన చర్యలు జరగడం వంటి సమస్యలు షూట్ లకు కారణమయ్యాయని తెలిపారు. ప్రతి రోజూ వివిధ జంటలు, ఫోటోగ్రాఫర్లు ఆలయం వద్ద షూట్ నిర్వహించడం వల్ల భక్తులు ఇబ్బందులు అనుభవిస్తున్నారు. ఇలాంటి అనుమతులు తొందరగా రద్దు చేయాలని మేము కోరుతున్నాము" అని వారు పేర్కొన్నారు. ఆందోళన కొనసాగుతుండగా, ఆలయ ఈవో రామశర్మ ఘటనా స్థలానికి చేరి గ్రామస్తులను సముదాయించారు. ఈవో రామశర్మ తెలిపారు, "గ్రామస్థుల వినతిపత్రాన్ని స్వీకరించాము. మేము ఉన్నతాధికారులకు నివేదిక పంపి, వారి ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. గ్రామస్తులు ఆలయ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేయగా, ఆలయ ప్రాంగణంలో ఆందోళన శాంతియుతంగా కొనసాగింది. స్థానికులు, "ఆలయం భక్తులందరికీ సమర్పణ స్థలమే, కాబట్టి షూట్ లకు అనుమతి ఇవ్వడం కుదరదని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ ఘటనతో ఆలయ షూట్ అనుమతులపై సమాజంలో చర్చలు మొదలయ్యాయి. సామాజిక మాధ్యమాల్లోనూ ఈ అంశం వినికిడి అవుతోంది. స్థానికులు, ఆలయ షూట్ లను పూర్తిగా నిషేధించాలని కోరుతూ పిటిషన్స్ సేకరించడం మొదలుపెట్టారు. గ్రామ వృద్ధులు, మహిళా సభ్యులు, యువతీ, యువకులు సహా నర్ఖూడ గ్రామస్థులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. ఆలయం ప్రాంగణంలో పెద్దజనసందడి ఏర్పడింది. పోలీసు, స్థానిక భద్రతా సిబ్బంది అక్కడి పరిస్థితులను పర్యవేక్షించారు. అలాగే, ఆలయ షూట్ అనుమతులపై ఎలాంటి కొత్త విధానాలు ఉంటే, భక్తుల ఆందోళనను తీరుస్తాయని అధికారులు తెలిపారు. ఇది ఆలయం భక్తులకూ, పర్యాటకులకు కూడా శాంతి మరియు భక్తి వాతావరణాన్ని కలిగిస్తుందని వారు చెప్పారు. గ్రామస్థులు ఇచ్చిన వినతిపత్రంలో, ఫొటో షూట్‌లు పాజిటివ్ రూపంలో నిర్వహించబడుతున్నా, ఆలయ చరిత్ర మరియు భక్తి పరిరక్షణ క్షేత్రంలో వాటిని నిషేధించాలని స్పష్టం చేశారు. వారు, "ఈ సమస్య తక్షణమే పరిష్కరించబడాలి, లేకపోతే మరింత ఘర్షణలు జరగవచ్చని హెచ్చరించారు. అలాగే, గ్రామ స్థాయి కమిటీ, ఆలయ మేనేజ్‌మెంట్‌తో చర్చలు జరుపుతూ, షూట్ లకు పరిమితులు విధించడం, ప్రత్యేక సమయాల్లో మాత్రమే అనుమతులు ఇవ్వడం వంటి మార్గాలను పరిశీలిస్తున్నారని సమాచారం. గ్రామస్తులు, భక్తులు, ఆలయ అధికారులు, మరియు స్థానిక మాధ్యమాలు ఈ అంశంపై తీవ్ర శ్రద్ధ తీసుకుంటుండగా, భవిష్యత్తులో రాష్ట్రశీశీ అనుమతులపై తుది నిర్ణయం ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం తీసుకోవబడుతుంది. ఈ ఆందోళన ద్వారా గ్రామస్థులు తమ సంస్కృతి, భక్తి, మరియు ఆలయ చరిత్రను రక్షించడానికి సంకల్పం చూపించారు.

# ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తే కేసులు పెట్టడం అన్యాయం....

### పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆగ్రహం...

పెద్దపల్లి/**ఆకాంక్ష జనవరి 26:** స్వరాష్ట్ర సాధనలో అనేక ఉద్యమాలు, పోరాటాలు, ఆత్మ బలిదానాలు ఇచ్చి తెలంగాణా రాష్ట్రాన్ని రూపొందించుకున్నందున ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం అన్యాయం అని పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆగ్రహంతో అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్‌రెడ్డి, పుట్ట మధుకర్ తో కలిసి కోరుకంటి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. ఈ వేడుకలో మాట్లాడిన చందర్, సమానత్వపు సమాజ స్థాపన కోసం భారత రాజ్యాంగం రూపొందించబడిందని, కుల, మత భేదాలకు మించిన న్యాయ సేవలు, లబ్ధి అందించాలన్న ఉద్దేశంతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్న విషయాన్ని వివరించారు. కోరుకంటి చందర్, తెలంగాణా తొలి సీఎం కెసీఆర్ పది ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు అన్ని రంగాల్లో లబ్ధులు చేకూర్చినందున, తెలంగాణను దేశంలోనే అభివృద్ధిలో ముందు వరుసలో నిలిపారని కొనియాడారు. మరోవైపు, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క పథకం సంపూర్ణంగా అమలు కాలేదని విమర్శిస్తూ, ప్రకటనలు, శంకుస్థాపనలతోనే కాలాన్ని గడుపుతుండటం అనర్థమని పేర్కొన్నారు. అదే సమయంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడితే కేసుల్లో ఇరికించడం, దాడులు చేయడం సాధారణంగా మారిందని, రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ పాలన కంటే నియంత పాలన కొనసాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చందర్, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేసి, పార్టీ కార్యకర్తలను మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘువీర్‌సింగ్, మూల విజయారెడ్డి, దాసరి ఉష, గోపు అయిలయ్య యాదవ్, ఉప్పు రాజ్‌కుమార్, పెంచాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలో కాంగ్రెస్ బీజేపీ నాయకుల మధ్య వాగ్వాదం....



ఆదిలాబాద్/**ఆకాంక్ష జనవరి 26:** నార్నూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన గ్రామసభలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై కాంగ్రెస్, బీజేపీ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం సంభవించింది. సర్పంచ్ బానోత్ కావేరి అధ్యక్షతన జరిగిన ఈ సభకు పాలకవర్గం, కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు పథకాన్ని యథావిధిగా కొనసాగిస్తూ గ్రామసభ తీర్మానం చేయాలని కోరగా, బీజేపీ మండల అధ్యక్షుడు బిక్కు రాథోడ్ నేతృత్వంలోని కార్యకర్తలు కాంగ్రెస్ నిర్ణయాలను తీవ్రంగా వ్యతిరేకించారు. వివరాల్లోకి వెళితే, బీజేపీ నేతలు "కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నార్నూర్ పంచాయతీకి ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు కేటాయించబడినాయి, అర్హులైన వారు ఎక్కడికి వెళ్ళారు" అనే అంశాలను వెలికితీసి మండిపడ్డారు. ఈ కారణంగా వాగ్వాదం తీవ్ర స్థాయికి చేరడంతో, గ్రామసభ ఎలాంటి నిర్ణయాలే తీసుకోకుండా ముగించబడింది. సభ ముగిసిన తరువాత, అర్హులైన గ్రామస్తులు సర్పంచ్ వద్దకు వచ్చి తమకు ఇళ్లు కేటాయించబడలేదని కన్నీళ్లు పెట్టారు. గ్రామసభలో ఉపసర్పంచ్ మహ్మద్ ఖురేషి, పంచాయతీ కార్యదర్శి మోతిరామ్, మాజీ జడ్పీటీసీలు హేమలత బ్రిజ్జిలాల్, రూపవతి జ్ఞానోబా పుష్కర్, లోకండే దేవ్ రావ్, రాథోడ్ బిక్కు మరియు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. గ్రామసభలో ఉద్రిక్తత మరియు రాజకీయ వాదాలు, గ్రామస్థుల హక్కులపై చర్చను మరింత క్లిష్టతరం చేసినట్లు పరిణామం ఉంది.

## జనసంద్రమైన బిజినపల్లి వైభవంగా ఆనందగిరి స్వామి 'బండ్ల ఊరేగింపు....



నాగర్ కర్నూల్ టౌన్/**ఆకాంక్ష జనవరి 26:** భక్తిభావం వెల్లివిరిసింది.. ఊరువాడ పులకించింది! శ్రీశ్రీశ్రీ ఆనందగిరి లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా సోమవారం బిజినపల్లి మండల కేంద్రంలో 'బండ్ల ఊరేగింపు' మహోత్సవం కన్నుల పండుగగా సాగింది. రంగురంగుల అలంకరణలు, మామిడి ఆకుల తోరణాలతో ముస్తాబైన ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు మరియు అగ్రికల్చర్ వాహనాలు ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆనందగిరి గుట్ట ప్రాంతం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఇసుక వేస్తే రాలనంత జనంతో ఆ పరిసరాలన్నీ జనసంద్రంగా మారాయి మహిళల ఆటపాటలు, భక్తుల కోలాహలం మధ్య పురవీధుల గుండా సాగిన ఈ ఊరేగింపు అంబరాన్నంటింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మిద్దె ఇందిరా రాములు, ఉప సర్పంచ్ గడ్డమీది మహేష్, వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొని జాతరను విజయవంతం చేశారు.

## 28న కేబినెట్ భేటీ.. పలు అంశాలకు గ్రీన్ సిగ్నల్

### సీఎం చంద్రబాబు అధ్యక్షతన బుధవారం కేబినెట్ భేటీ జరగనుంది.....




రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఎప్పటికప్పుడు సమర్థమైన పాలన అందిస్తోంది. ప్రభుత్వ పని తీరు, చేయాల్సిన పనులు, కొత్త పథకాల అమలుపై ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తోంది. ఇందులో భాగంగా ఎంపీలు, పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులతో వరుస భేటీలు నిర్వహిస్తోంది. ప్రభుత్వ పథకాలు, పని తీరుపై సమీక్షిస్తోంది. ఇప్పటికే పలుమార్లు ఏపీ కేబినెట్ భేటీ అయింది. పలు అంశాలకు ఆమోదం తెలిపారు. తాజాగా మరోసారి కేబినెట్ భేటీ నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే తేదీని ఖరారు చేశారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఈ నెల 28న కేబినెట్ భేటీ కావాలని నిర్ణయించారు. ఈ భేటీలో పలు అంశాలపై చర్చించనున్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలపైనా చర్చించనున్నారు. రాష్ట్రాల ఎంపీలకు చేయాల్సిన సూచనలపైనా చర్చించనున్నారు. ఈ భేటీ అనంతరం సీఎం చంద్రబాబు వరుస పర్యటనలు చేయనున్నారు. 29న అరకు, 30,31న కుప్పంలో ఆయన పర్యటించనున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను చంద్రబాబు ప్రారంభించనున్నారు.

## అరెస్టు భయంతోనే ఈ కుప్పిగంతులా




'నాకు భయం లేదు' అని గొప్పగా చెప్పుకునే నేతలు.. విచారణ పేరు వినగానే వణికిపోవడం కొత్త కాదు. అధికారం చేతిలో ఉన్నంత కాలం ప్రజాస్వామ్యాన్ని తొక్కి, ప్రతిపక్షాల గొంతులు నొక్కి ఇప్పుడు అదే ప్రజాస్వామ్య వ్యవస్థ ముందుకు వచ్చేసరికి మాటలతోనే యుద్ధం చేస్తున్నారు. అరెస్టు భయంతోనే ఈ కుప్పిగంతులా 'నాకు భయం లేదు' అని గొప్పగా చెప్పుకునే నేతలు.. విచారణ పేరు వినగానే వణికిపోవడం కొత్త కాదు. అధికారం చేతిలో ఉన్నంత కాలం ప్రజాస్వామ్యాన్ని తొక్కి, ప్రతిపక్షాల గొంతులు నొక్కి ఇప్పుడు అదే ప్రజాస్వామ్య వ్యవస్థ ముందుకు వచ్చేసరికి మాటలతోనే యుద్ధం చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ ప్రారంభమైన నాటి నుంచి మాజీ మంత్రి కేటీఆర్ ప్రవర్తన చూస్తే.. ధైర్యం నటన ఒకటి, లోపల దాగి ఉన్న భయం ఇంకొకటి అన్న విషయం స్పష్టంగా కనిపిస్తోంది. ఒకవైపు అరెస్టు చేస్తారా చేయలేరా అంటూ మీడియా ముందు సవాళ్లు విసురుతూనే.. మరోవైపు అదే భయం ఆయన మాటల్లో, చేష్టల్లో ప్రతిరోజూ బయటపడుతోంది. అధికారంలో ఉన్నన్ని రోజులు ప్రతిపక్ష నేతలు, ప్రజా సంఘాల నాయకులపై రకరకాల కేసులు బనాయించి.. అర్ధరాత్రుళ్లు ఇళ్లపై పడి తలుపులు బద్దలుగొట్టి వారిని ఎత్తుకెళ్లిన రోజులు కేటీఆర్ అప్పుడే మర్చిపోయారా లేక వారి హయాంలో మాదిరే అర్ధరాత్రిళ్లు ఎత్తుకు వెళ్లకుండా ఇలా మర్యాదపూర్వకంగా నోటీసులు ఇచ్చి పిలుస్తుండడం ఆయనకు నచ్చడం లేదా

### కూతురు చెప్పినా బుకాయిస్తారా

బీఆర్ఎస్ హయాంలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందనే విషయం రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి తెలుసు.. రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసే నాయకులు సాధారణ ఫోన్లలో మాట్లాడడం మానేసి వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్ యాప్‌ల్లో ఫోన్ కాల్స్ మాట్లాడుకునేవారు.. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వాళ్లు సైతం తమ మాటలను బీఆర్ఎస్ నాయకులు ఎక్కడ వింటున్నారోనని హడలి పోయేవారు.. తనకు ఫోన్ చేయొద్దని స్వయంగా హరీశ్ రావు బీఆర్ఎస్ నాయకులకు చెప్పారని కేసీఆర్ కుటుంబంతో తొలి నుంచి అనుబంధం ఉన్నవి. ప్రకాశ్ ఒక యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. ఇక కేటీఆర్ చెల్లెలు కవిత తన భర్త ఫోన్‌ను సైతం ట్యాప్ చేశారని స్వయంగా మీడియా ముందే చెప్పారు.. ఆ ఇంటి ఆడ బిడ్డే ఈ విషయం చెప్పిన తర్వాత కూడా ఇంకా తాము ఫోన్ ట్యాపింగ్ చేయించలేదని.. తాము సుద్దపూసలమని బుకాయించడం కేటీఆర్, హరీశ్ రావులకే చెల్లింది.

### ఉద్యమాన్ని అడ్డంపెట్టుకుని..

ఉద్యమాన్ని కవచంగా చేసుకొని అడ్డగోలుగా మాట్లాడడాన్ని అలవాటు చేసుకున్న కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు.. అధికారంలో ఉన్నప్పుడు మరింతగా రెచ్చిపోయారు. కేసీఆర్ బహిరంగ సభలు, ప్రెస్‌మీట్లలో వాడిన పరమ కంపు పదజాలమంతా ప్రజలకు గుర్తే ఉంది. తమకు నచ్చని వారిని.. తమ వ్యతిరేకులను తెలంగాణ వ్యతిరేకులుగా ముద్రలు వేసి అడ్డగోలుగా మాట్లాడారు. ఉద్యమ సమయంలో అరెస్టు చేయడానికి వెళ్లిన పోలీసులను, నిబంధనలు అంగీకరించవని చెప్పిన అధికారులను వీరు తిట్టిన తిట్లు ఇప్పటికీ యూట్యూబ్‌లో ఉంటాయి. హరీశ్ రావు ఢిల్లీ ఏపీ భవన్‌లో ఏకంగా ఓ బీసీ అధికారిని కొట్టడమే కాకుండా కులం పేరుతో దూషించాడు. అదేమంటే ఉద్యమకారులమని.. అవతలివాళ్లు తెలంగాణ ద్రోహులని సమర్థించుకున్నారు. ఉద్యమంలో భాగంగా వాటిని ప్రజలు చూసీచూడనట్లు వదిలేశారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు తీరుమారలేదు.. తాము ప్రజాస్వామ్యంలో ఉన్నామని... తమ అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని వారు మర్చిపోయారు. ఈ క్రమంలోనే ఫోన్ ట్యాపింగ్ వంటి అనైతిక చర్యలకు తెగబడ్డారు. ఇప్పుడు మాత్రం తమకేం తెలియదని.. తాము సత్య హరిశ్చంద్రుల వారసులమని బావ, బావమరుదులు ప్రకటనలు ఇస్తున్నారు..

### అందుకే ప్రభుత్వంపై విమర్శలు..

నిజానికి ఫోన్ ట్యాపింగ్ విచారణ అంటేనే హరీశ్ రావు, కేటీఆర్ వణికిపోతున్నారు. విచారణకు పిలిచిన ప్రతిసారి తామేదో స్వాతంత్ర్య పోరాటానికి వెళ్లి వచ్చిన వారిలా జిల్లాలు, మండలాలు, గ్రామాల నుంచి నేతలు, కార్యకర్తలను పిలిపించి స్వాగతాలు చెప్పించుకుంటున్నారు. పైగా తామే సిట్‌ను విచారించినట్లు ఫోజులు కొడుతున్నారు. తాము తిరిగి అధికారంలోకి వస్తే ప్రస్తుతం విచారణ చేపడుతున్న అధికారుల అంతు చూస్తామంటూ బహిరంగంగానే బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇక నోటీసులు ఇచ్చింది మొదలు తమ మీడియా చేత ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై అసత్యాల ప్రచారం చేయిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయం అధికారికంగా నిరూపితమైతే తాము రాజకీయంగా శాశ్వతంగా సమాధి అవుతామనే విషయం వారికి తెలుసు.. అందుకే నిత్యం అసభ్య పదజాలంతో రేవంత్ రెడ్డిని దూషిస్తున్నారు. ఆ మాటలకు ఆయన రెచ్చిపోయి వారిని అరెస్టు చేయిస్తే విషయాన్ని పక్కదారి పట్టించాలనే కుట్రతో బావ బావమరదులు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు.

### ఇప్పటికైనా తీరు మార్చుకోవాలి..

బీఆర్ఎస్ నాయకులు ఒక్కటి గుర్తుంచుకోవాలి.. రేవంత్ రెడ్డి సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చినవాడు.. అనేక అవమానాలు, అవహేళనలను ఎదుర్కొంటూ ముఖ్యమంత్రి స్థానం వరకు ఎదిగిన నాయకుడు. ప్రతీకారం ఆయన మార్గం కాదు.. అదే ప్రధానమని భావిస్తే ఇప్పటికే కేటీఆర్, హరీశ్‌రావు పదుల సార్లు జైలుపాలయ్యే వారు..

# అంగరంగ వైభవంగా భళా బసవన్న బండలాగుడు పోటీలు...

కర్నూల్/ఆకాంక్ష **జనవరి 26:** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండల పరిధిలోని బొమ్మిరెడ్డి పల్లి గ్రామంలో భళా బసవన్న బండలాగుడు పోటీలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. గ్రామీణ సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ పోటీలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ పోటీలను ఎమ్మెల్యే కే. శ్యామ్ కుమార్ ఘనంగా ప్రారంభించారు. ఎక్స్ ఎంపీపీ, కర్నూలు జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం అత్యంత సజావుగా, విజయవంతంగా సాగింది. పోటీలకు ముఖ్య అతిథిగా కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ కోయల్ హాజరై క్రీడాకారులను, గ్రామస్తులను ఉత్సాహపరిచారు. అనంతరం విజేతలకు ఆయన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పోటీల్లో తెలంగాణ రాష్ట్రం రామవరం గ్రామానికి చెందిన అభయ ఆంజనేయ జట్టు గిత్తలు ప్రథమ బహుమతిగా రూ.50,000 నగదు గెలుచుకున్నాయి. ద్వితీయ బహుమతిని బొమ్మిరెడ్డి పల్లి వెంకటేశ్వర స్వామి జట్టు (బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు గిత్తలు) దక్కించుకుంది. తృతీయ బహుమతి నారాయణపురం గ్రామానికి చెందిన షేక్ మహమ్మద్ షరీఫ్ గిత్తలకు లభించింది. నాలుగో బహుమతి కానాల గ్రామానికి చెందిన గుండం చిన్నారెడ్డి బీరం బుల్స్ గిత్తలు గెలుచుకోగా, ఐదవ బహుమతి కోడుమూరు మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దుబ్బన్న గిత్తలకు దక్కింది. ఆరవ బహుమతిని కొత్తకోట గ్రామానికి చెందిన డాక్టర్ గురునాథ్ గిత్తలు సాధించగా, ఏడవ బహుమతిని గుత్తి మండలానికి చెందిన టెంకాయల రాము గిత్తలు గెలుచుకున్నాయి. ఈ కార్యక్రమంలో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ కోయల్‌తో పాటు పత్తికొండ నియోజకవర్గ డీఎస్పీ వెంకటరామయ్య, సీఐ యుగంధర్, వెల్దుర్తి మరియు కృష్ణగిరి ఎస్సైలు ఎం. రమేష్, మల్లికార్జున్ పాల్గొన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎక్స్ ఎంపీపీ బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు, ఎక్స్ ఎంపీపీ ఎల్.ఈ. జ్ఞానేశ్వర్ గౌడ్, మండల అధ్యక్షుడు బలరాం గౌడ్, తెలుగు యువత అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, బోగోలు అమర్నాథ్ గౌడ్ తదితర నాయకులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. గ్రామీణ సంప్రదాయ క్రీడలకు ప్రతీకగా నిలిచిన ఈ బండలాగుడు పోటీలు యువతలో ఉత్సాహాన్ని నింపడంతో పాటు గ్రామీణ క్రీడలకు మరింత ప్రోత్సాహం అందించాయని నిర్వాహకులు తెలిపారు.





## బిఎల్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా 'నెవర్ గివ్ అప్.....

### బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి....



ఉప్పల్/ఆకాంక్ష **జనవరి 26:** రామంతపూర్ డివిజన్ ఇంద్రానగర్ చిన్న చెరువులో గంధం జోత్స్నా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన బిఎల్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ఘనంగా ముగిసింది. క్రీడాభిమానుల ఉత్సాహం, క్రీడాకారుల పోటీతత్వంతో సాగిన ఈ టోర్నీలో 'నెవర్ గివ్ అప్' జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన 'నెవర్ గివ్ అప్' జట్టుకు ప్రథమ బహుమతిగా రూ.30,000 నగదు మరియు కప్పును ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి చేతులమీదుగా అందజేశారు. ద్వితీయ బహుమతిగా 'ఆర్ ఎన్' జట్టుకు రూ.15,000 నగదు మరియు కప్పును ప్రదానం చేశారు. బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే క్రీడాకారులను అభినందిస్తూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ గుణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్ మల్లాపూర్ పన్నాల దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, సంధ్య, దయాకర్ రెడ్డి, కొప్పు నర్సింగ్ రావు, సూరం శంకర్, చాంద్ పాషా, శంకరన్న, సాయి, సమీర్, జేసీబీ రాజు, శ్రీకాంత్ గౌడ్, మనీష్, సాలార్, మహేందర్, సాగర్, ఆపిల్ శీను, మారుతి, శ్రీనివాస్, రవి, కిరణ్, మున్నా, లడ్డు, రామకృష్ణ, రాజు, ప్రేమ్, శ్రీనివాస్ రెడ్డి, నందు, భాగ్యతో పాటు క్రీడాకారులు, నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. టోర్నమెంట్ విజయవంతంగా ముగియడంపై నిర్వాహకులను పలువురు అభినందించారు.

## నిరంతరం చట్టబద్ధంగా, నిబద్ధతతో,

# ధైర్యంగా విధులు నిర్వహించాలి...

### సీపీ అంబర్ కిషోర్ ఝా...



గోదావరిఖనిఆకాంక్ష **జనవరి 26:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసు సిబ్బంది నిరంతరం చట్టబద్ధంగా, నిబద్ధతతో, ధైర్యంగా, క్రమశిక్షణతో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్ సూచించారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో సీపీ జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ పౌరులకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి మౌలిక విలువలను అందించిందని తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. చట్టాలను గౌరవిస్తూ, సామాజిక బాధ్యతతో ప్రతి పౌరుడు మెలగాలని సూచించారు. రాజ్యాంగం అందించిన స్ఫూర్తితోనే దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతూ ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగిస్తోందని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయుడి హృదయంలో ప్రత్యేక స్థానం కలిగిన దినమని, ఎన్నో త్యాగాల ఫలితంగా దేశానికి రాజ్యాంగం లభించిందని సీపీ గుర్తు చేశారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్య వ్యవస్థలు మహనీయుల ప్రాణత్యాగాల వల్లనే సాధ్యమయ్యాయని, అలాంటి మహనీయులను ఎప్పటికీ స్మరించుకోవాలని అన్నారు. పోలీసు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి సీపీ అంబర్ కిషోర్ ఝా స్వహస్తాలతో ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె. శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్రగౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు, వివిధ ఇన్స్పెక్టర్లు, ఏఓ శ్రీనివాస్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, వివిధ వింగ్స్ సిబ్బంది, సీపీఓ సిబ్బంది, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## స్కూల్ విద్యార్థులకు టైబెల్టులు పంపిణీ...



మిడ్జిల్/ఆకాంక్ష **జనవరి 26:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మిడ్జిల్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టైబెల్టులను పంపిణీ చేశారు. మిడ్జిల్ ఏడవ వార్డు సభ్యులు భాగం మంజులవరుణ్ రాజు దంపతులు తమ స్వంత నిధులతో సమకూర్చిన టైబెల్టులను మిడ్జిల్ మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా బరిగెల సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడే విధంగా మంజులవరుణ్ రాజు దంపతులు చేసిన సేవ అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు బరిగెల శ్రీలత ప్రభుదాస్, గుళ్ళ శ్రీశైల ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు దానయ్య నాయకులు, ఎదుల జగన్ గౌడ్, బిర్లా నాగయ్య, రవీంద్ర, కోట్ల శేఖర్, సురేష్ కుమార్, రాములు, గోపాల్ యాదవ్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఖబడ్దార్.. ఎమ్మెల్యే..!

### వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతాం...

### దళిత సంఘాల నేతల తీవ్ర ఆగ్రహం...




పెద్దపల్లిటౌన్/ **ఆకాంక్ష జనవరి 26:** ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మహిళలను అవమానించేలా, రేప్ చేస్తే పుణ్యం వస్తుందంటూ అత్యంత నీచమైన వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వివిధ దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. సోమవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మధ్యప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే ఫూల్‌సింగ్ బరయ్యా చేసిన వ్యాఖ్యలు సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేశాయని తీవ్రంగా మండిపడ్డారు. భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన అవకాశాలు లభిస్తున్నాయని నేతలు గుర్తుచేశారు. ముఖ్యంగా మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు రాజ్యాంగంలో ప్రత్యేక ఆర్టికల్స్ పొందుపరిచిన మహనీయుడు అంబేద్కర్ అని వారు తెలిపారు. అలాంటి గొప్ప రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తూ కొందరు రాజకీయ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేయడం దేశానికి అవమానమని అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా, ఇప్పటికీ ఎస్సీ, ఎస్టీ, బీసీలపై అగ్రవర్ణ దురహంకారం కొనసాగుతుండటం బాధాకరమని దళిత నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్న భావనతో తాము ముందుకు సాగుతున్నామని, మహిళలను కించపరిచే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. సంబంధిత ఎమ్మెల్యే తన వైఖరి మార్చుకోకపోతే దళిత సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మిని అంబేద్కర్ గ్రంథం అందించి ఘనంగా సన్మానించినట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో ఆల్ ఎంప్లాయిస్ సొసైటీ ఫౌండర్ లింగమల్ల శంకరయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, పెద్దపల్లి జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కొంకటి లింగమూర్తి, మహిళా సంఘం నాయకురాలు ఎస్. రామలక్ష్మీ, ఈ. భాగ్యలక్ష్మి, పీ. విజయ, ఎండీ నూర్య, శీర్ష తదితరులు పాల్గొన్నారు.

### డబల్ బెడ్ రూంల వద్ద అన్ని

## మౌలిక సదుపాయాలు పూర్తి చేస్తాం...

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామణరావు...



పెద్దపల్లి/**ఆకాంక్ష జనవరి 26:** పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్స్ (ఖ×ణఖీ) ద్వారా డబల్ బెడ్ రూంల పరిసర ప్రాంతాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతకుంట విజయరామణరావు సోమవారం శంకుస్థాపన చేశారు. కూనారం రోడ్డులో ఉన్న డబల్ బెడ్ రూంల వద్ద రూ.1.30 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని చందపల్లి డబల్ బెడ్ రూంలకు వెళ్లే ప్రధాన దారి అభివృద్ధితో పాటు ఇతర మౌలిక వసతుల కోసం సుమారు రూ.2 కోట్లకు పైగా నిధులు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రాంపల్లి డబల్ బెడ్ రూంల వద్ద రూ.1.03 కోట్లతో ఇంటర్నల్ రోడ్లు, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తిచేయనున్నట్లు వెల్లడించారు. డబల్ బెడ్ రూంల ప్రాంతాల్లో తగిన లైటింగ్ ఏర్పాటుతో పాటు రోడ్లకు ఇరువైపులా చెట్లు నాటించి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో పెద్దపల్లి పట్టణంలోని 3, 21, 36 వార్డులకు సంబంధించిన 29 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు, నాయకులకు, మీడియా మిత్రులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మేనేజర్ లింగయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పాలెం విద్యార్థికి ఢిల్లీ పరేడ్‌లో అరుదైన గౌరవం...





నాగర్ కర్నూల్ టౌన్/**ఆకాంక్ష జనవరి 26:** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలోని పేరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఘనమైన గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం పాలెం గ్రామానికి చెందిన డాక్టర్ భీమ్ భరత్ రామ్ చందర్ పాల్గొని జిల్లా ప్రజలకు గర్వకారణంగా నిలిచారు. సిద్దిపేట జిల్లా ములుగు సమీపంలోని ఆర్వీఎం మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ చివరి సంవత్సరం చదువుతున్న ఆయన, తెలంగాణ రాష్ట్ర కాలోజీ నారాయణ రావు ఆరోగ్య విశ్వవిద్యాలయం తరఫున ఎంపికై గుజరాత్‌లో ప్రత్యేక శిక్షణ పొందిన అనంతరం ఢిల్లీ పరేడ్‌కు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన కొద్ది మంది ప్రతిభావంతులలో ఒకరిగా డాక్టర్ భీమ్ భరత్ రామ్ చందర్ పరేడ్‌లో పాల్గొనడం విశేషం. పాలెం గ్రామం నుంచి ఒక విద్యార్థి రాష్ట్రపతి భవన్ ఎదుట జరిగే గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో అడుగుపెట్టడం గ్రామ చరిత్రలోనే గర్వించదగిన ఘట్టంగా గ్రామస్తులు అభివర్ణించారు. ఆయన తండ్రి బోనాసి రామచందర్ నాగర్ కర్నూల్ జిల్లా కోర్టులో అడ్వకేట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాలెం గ్రామ ప్రజలు, యువత, మేధావులు డాక్టర్ భీమ్ భరత్ రామ్ చందర్‌ను అభినందిస్తూ, ఆయన సాధన మరెందరో విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయిలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా పాలెం గ్రామానికి మంచి పేరు ఈ ఘనతపై హర్షం వ్యక్తం చేశారు.

# రెపరెపలాడిన త్రివర్ణ పతాకం...

### ఘనంగా 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...



కర్నూల్/**ఆకాంక్ష జనవరి 26:** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజక వర్గంలోని వెల్దుర్తి మండల కేంద్రంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు చేపట్టి దేశభక్తి భావాలను ఉట్టిపడేలా ప్రదర్శించారు. వెల్దుర్తి సర్కిల్ కార్యాలయంలో సీఐ ఆధ్వర్యంలో, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ దేశ రక్షణతో పాటు ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతకే పోలీసు శాఖ ప్రధాన ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ప్రజల భద్రతే లక్ష్యంగా అంకితభావంతో సేవలందిస్తున్నామని తెలిపారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. అలాగే ఎమ్మార్వో కార్యాలయం, ఎండిఓ కార్యాలయాల్లో కూడా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఉద్యోగులతో కలిసి జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం అనేది కేవలం పండుగగా కాకుండా ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, రాజ్యాంగ ఆత్మను గౌరవించడం, ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలందించడమే నిజమైన స్వాతంత్ర దినోత్సవ స్ఫూర్తి అని పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు అందుబాటులో ఉండి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొని జైహో నినాదాలతో వాతావరణాన్ని దేశభక్తితో నింపారు. వెల్దుర్తి మండల కేంద్రం అంతటా త్రివర్ణ పతాకాలు రెపరెపలాడుతూ పండుగ వాతావరణం నెలకొంది.

### హ్యాట్సాఫ్ దినేష్..మానవత్వానికి

# నిలువెత్తు నిదర్శనం సజ్జనార్



హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 26:** మనుషులున్నారు కానీ.. మానవత్వం ఏది?' అనే ప్రశ్నకు నిలువెత్తు నిదర్శనం దినేష్ అని హైదరాబాద్ సిపి సజ్జనార్ ప్రశంసించారు. అఫ్జల్‌గంజ్‌కు చెందిన దినేష్ ఇటీవల నాంపల్లి ఫర్నిచర్ షాపులో జరిగిన అగ్ని ప్రమాద సమయంలో చూపిన తెగువ చూస్తే.. మానవత్వం ఇంకా చనిపోలేదని ఉందనిపిస్తుందన్నారు. ఓ పక్క ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న మంటలు.. మరోపక్క బాధితుల ఆర్తనాదాలు.. అయినా దినేష్ వెనకడుగు వేయలేదని కొనియాడారు. తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సహాయక చర్యల్లో పాల్గొన్నారని మెచ్చుకున్నారు. ప్రమాదం జరిగితే వీడియోలు తీస్తూ కాలక్షేపం చేసే ఈ రోజుల్లో.. ప్రాణాలకు తెగించి దినేష్ చేసిన సాయం నిజంగా సాహసోపేతమన్నారు. ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా దినేష్‌ను సత్కరించుకోవడం ఎంతో గర్వంగా ఉందని, హ్యాట్సాఫ్ దినేష్ అని సిపి సజ్జనార్ హర్షం వ్యక్తం చేశారు.

## దుబ్బాక పట్టణంలో జాతీయ జెండాను

## తలక్రిందులుగా ఎగురవేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



సిద్దిపేట/ఆకాంక్ష **జనవరి 26:** సిద్దిపేట జిల్లాలో జాతీయ జెండాను తలక్రిందులుగా ఎగురవేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలంటూ పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ నాయకులు మచ్చ శ్రీనివాస్, నరేష్ లు ఫిర్యాదు చేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా దుబ్బాక పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి జాతీయ జెండాను తలక్రిందులుగా ఎగురవేశారు. దీంతో దుబ్బాక స్థానిక కాంగ్రెస్ నాయకులు జాతీయ జెండాను అవమానించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. గాంధీ చౌరస్తా వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రాజకీయ విమర్శలు చేయడంతో కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకుల మధ్య వివాదం ఏర్పడింది. ఇది వర్గాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడమే కాకుండా పెద్దపెద్ద పెట్టున నినాదాలు చేశారు

### భారత క్రికెట్‌కు దిక్సూచి చూపిన

## పరిపాలన దిగ్గజం బింద్రా కన్నుమూత...



న్యూఢిల్లీ/**ఆకాంక్ష జనవరి 26:** భారత క్రికెట్ వికాసానికి ఎనలేని సేవలందించిన మాజీ బీసీసీఐ అధ్యక్షుడు ఇంద్రజిత్ సింగ్ బింద్రా (84) కన్నుమూశారు. ఢిల్లీలోని తన నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ వర్గాలు తెలిపాయి. బింద్రా మృతి భారత క్రికెట్ పరిపాలన రంగానికి తీరని లోటుగా క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. క్రికెట్ నిర్వాహకుడిగా బింద్రా తనదైన ముద్ర వేశారు. బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన కాలంలో భారత క్రికెట్‌కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. టెలివిజన్ ప్రసార హక్కులకు సంబంధించిన దూరదర్శన్ కేసుతో ఒక దశలో ఆయన వార్తల్లో నిలిచినా, సమర్థవంతమైన పరిపాలనాధికారిగా గుర్తింపు పొందారు. భారత క్రికెట్ నిర్మాణంలో సంస్థాగత మార్పులు, వసతుల అభివృద్ధి దిశగా ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని క్రికెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇంద్రజిత్ సింగ్ బింద్రా మృతిపట్ల భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) తీవ్ర సంతాపం ప్రకటిస్తూ, ఆయన సేవలను స్మరించింది.

## రక్తదానం మహాదానం ప్రాణదానంతో సమానం....

### రక్తదానమునకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలి...




విశాఖపట్నం/**ఆకాంక్ష జనవరి 26:** రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతీ ఒక్కరూ రక్తదానమునకు ముందుకు రావాలని విశాఖ ద్వారక నగర్ లోని ఎంఎస్ఎంఈ ఫోకస్డ్ ఎన్‌బీఎఫ్‌సీ 'సారథి ఫైనాన్స్' ఆధ్వర్యంలో రక్తదానముకు పిలుపునిచ్చారు. సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలపై దృష్టి సారించే నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ 'సారథి ఫైనాన్స్' ఆధ్వర్యంలో విశాఖపట్నంలో సామాజిక బాధ్యతతో కూడిన రక్తదాన శిబిరం నిర్వహించబడింది. సంస్థ చేపట్టిన దేశవ్యాప్త సామాజిక కార్యక్రమాలలో భాగంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరానికి రక్తదానం చేసేందుకు చాలా మంది దాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఒకరి రక్తదానం ద్వారా 6 గురి వ్యక్తులను ప్రాణాపాయం నుండి కాపాడవచ్చున్నారు. రక్తం నుండి ప్లాస్మా, ప్లేట్ లెట్లు, ఎర్ర,తెల్ల రక్త కణాలు వంటి కంపోనెంట్లు అందించవచ్చున్నారు. దాదాపు 10 లీటర్ల రక్తాన్ని సేకరించి, స్థానిక ఆసుపత్రుల అవసరాల కోసం మరియు రక్త నిల్వల కొరతను తీర్చడానికి అందజేశారు. స్థానిక ఆరోగ్య వ్యవస్థలకు మద్దతుగా సారథి ఫైనాన్స్ దేశవ్యాప్తంగా ఆరు వేర్వేరు నగరాల్లో ఇటువంటి డ్రైవ్‌లను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు, కస్టమర్లు, భాగస్వాములు మరియు స్థానిక నివాసితులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సారథి ఫైనాన్స్ ప్రధానంగా ఎంఎస్ఎంఈల జీవనోపాధిని, ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నప్పటికీ, ఈ చొరవ ద్వారా ఆర్థిక సేవలకు అతీతంగా సమాజ శ్రేయస్సు పట్ల తమకున్న అంకితభావాన్ని చాటుకుంది. స్థానిక ప్రజల నుండి లభించిన స్పందన పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. తక్షణ మరియు ప్రత్యక్ష ప్రభావం చూపే ఇటువంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ప్రజలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని ఈ శిబిరం నిరూపించింది. తమ ఎంఎస్ఎంఈ నెట్‌వర్క్‌తో పాటు, ఇటువంటి సామాజిక బాధ్యతాయుతమైన పనుల ద్వారా పటిష్టమైన స్థానిక సమాజాల నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని సారథి ఫైనాన్స్ లక్ష్యంగా పెట్టుకుంది.



## పునరాలోచనలో సమ్మక్కసారలమ్మ జాతర వీఐపీ పాసుల విధానం...

### తెలంగాణ రాష్ట్ర మహిళా, చైర్మన్ మంత్రి సీతక్క...



మేడారం/**ఆకాంక్ష జనవరి 26:** ఈ సంవత్సరపు సమ్మక్కసారలమ్మ మహాజాతర సందర్భంగా లక్షలాది భక్తులు మొక్కుల చెల్లింపుల కోసం మేడారం పరిధిలో తరలివస్తారని తెలంగాణ రాష్ట్ర మహిళా, చైర్మన్ మంత్రి సీతక్క తెలిపారు. ఈనేపథ్యంలో వీఐపీ, వీవీఐపీ పాసుల విధానం పునరాలోచనలో ఉందని ఆమె స్పష్టం చేశారు. మంత్రి సీతక్క వివరాలివ్వగా, "వీఐపీల కోసం ప్రత్యేకంగా పాసులు ఇవ్వడం గొప్పదనం కాదు. భక్తులు పబ్లిక్‌గా దర్శనం చేసేవాళ్లు అయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలి. లక్షలాది పాసులు కట్టిస్తే సాధారణ భక్తులు ఎలా దర్శనం పొందగలరో ఆలోచిస్తున్నాం. అందువలన అసలు జాతరలో పాసుల విధానాన్ని రద్దు చేసేందుకు కూడా ఆలోచిస్తున్నాం" అని తెలిపారు. పాసుల జారీ విషయంలో ఇప్పటికే స్థానిక మరియు స్థానికేతర ప్రజాప్రతినిధులను గౌరవిస్తూ కొంత పాసులు పంపిణీ చేశామని, కానీ తదుపరి పాసుల కోసం అధికారులపై, ప్రజాప్రతినిధులపై ఒత్తిడి చేయకూడదని మంత్రి సూచించారు. వీఐపీలు కూడా క్రమశిక్షణగా, సక్రమంగా వ్యవహరించాలని ఆమె వెల్లడించారు. అదనంగా, రేపటి నుంచి సమ్మక్కసారలమ్మ గద్దెల మీదకు భక్తులను అనుమతించదని, దర్శనానికి క్యూలైన్ ఏర్పాటు చేశామని మంత్రి సీతక్క వెల్లడించారు. "ప్రతి భక్తుడు క్రమశిక్షణ పాటిస్తూ, స్వీయ నియంత్రణతో క్యూలైన్ ద్వారా మాత్రమే దర్శనం పొందాలి" అని ఆమె భక్తులకు సూచించారు. ఈ విధంగా, భక్తుల భద్రత, సౌకర్యం, సక్రమ దర్శనాన్ని ప్రథమ దృష్ట్యా ముఖ్యంగా పరిగణిస్తూ వీఐపీ విధానంలో మార్పులు రాబడే అవకాశం ఉందని ప్రభుత్వం తెలిపింది.

# తుంగతుర్తిలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి శంకుస్థాపన....



తుంగతుర్తి/**ఆకాంక్ష జనవరి 26:** తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి సోమవారం గ్రామ సర్పంచ్ ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మండల ప్రజలు వివిధ పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చినప్పుడు పబ్లిక్ టాయిలెట్స్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అందరి సౌకర్యార్థం ఈ పబ్లిక్ టాయిలెట్స్‌ను నిర్మిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు పరిశుభ్రతను పాటిస్తూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంకినేని రవీందర్ రావు, ఉప సర్పంచ్ శ్రీను, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధితో పాటు పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

## వెంకట్రావుపేట సర్పంచ్ బండారు కవిత స్వామిగౌడ్




సిద్ధిపేట/**ఆకాంక్ష జనవరి 26:** సిద్ధిపేట జిల్లా తొగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో గ్రామాభివృద్ధితో పాటు పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని గ్రామ సర్పంచ్ బండారు కవిత స్వామిగౌడ్ తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వెంకట్రావుపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆమె త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన డెస్కులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డెస్కుల ఏర్పాటు కోసం గ్రామస్తులు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముందుకు వచ్చిన పంచాయతీ కార్యదర్శి రవీందర్‌ను ఆమె అభినందించారు.అలాగే పాఠశాల నుండి పలు పోటీలలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కూడా ప్రోత్సాహక బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు నహిమా కౌసర్, వెంకటయ్య, ప్రముఖ కవి బండకాడి అంజయ్య గౌడ్, ఉప సర్పంచ్ లచోళ్ల లింగం, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు...



నాగర్ కర్నూల్ టౌన్, **ఆకాంక్ష జనవరి 26:** నాగర్ కర్నూల్ మండలంలోని అన్ని గ్రామాల్లో 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ మునీరుద్దీన్, ఎంపీడీవో కథలప్ప, ఎస్సై కే. శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ రవికుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు తమ కార్యాలయాలపై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామ పంచాయతీల వద్ద పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపిస్తూ, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణతో నినాదాలు చేస్తూ ఊరేగింపులు నిర్వహించారు. నృత్యాలు, కోలాటాలతో గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

# సిద్ధిపేట జిల్లా తపస్పల్లిలో మిషన్ భగీరథ నిర్లక్ష్యం..



కొమురవెల్లి/**ఆకాంక్ష జనవరి 26:** అధికారుల అలసత్వంతో వృథాగా నీరు సిద్ధిపేట జిల్లా కొండపాక మండలం తపస్పల్లి గ్రామంలో మిషన్ భగీరథ తాగునీటి ట్యాంక్ నిర్వహణ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. ట్యాంక్ నుంచి నీరు బొర్లిపోతున్నా, పైప్‌లైన్లు పగిలి విలువైన తాగునీరు బయటకు వృథాగా పోతున్నా సంబంధిత సిబ్బంది పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్యాంక్ వద్ద విధులు నిర్వహించాల్సిన వాటర్‌మాన్ కేవలం నామమాత్రంగానే ఉద్యోగం చేస్తున్నాడని, సమయానికి ట్యాంక్‌ను పర్యవేక్షించకపోవడం వల్ల సమస్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ అంశంపై గతంలోనే పలుమార్లు గ్రామస్తులు ఫిర్యాదులు చేయడంతో పాటు, పత్రికల్లోనూ, వార్తా మాధ్యమాల్లోనూ కథనాలు వెలువడ్డాయి. ఒక దశలో గ్రామమంతా బిందెలతో ట్యాంక్ ముందు ధర్నా నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేసింది. అప్పట్లో స్పందించిన అధికారులు కొద్ది రోజుల పాటు సంబంధిత వాటర్‌మాన్‌ను కొండపాకకు బదిలీ చేశారు. అయితే కొంతకాలానికే ఎలాంటి వివరణ లేకుండానే మళ్లీ తపస్పల్లిలోనే అదే సిబ్బందిని విధుల్లో కొనసాగించడం గమనార్హం.గ్రామంలో ప్రస్తుతం కూడా అదే పరిస్థితి కొనసాగుతుండటంతో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. ఎన్నిసార్లు కంప్లైంట్‌లు ఇచ్చినా మిషన్ భగీరథ ఏఈ మాత్రం సంబంధిత వాటర్‌మాన్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. స్వయంగా ఏఈ గారికి సమస్య వివరించినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఒకవైపు నీటి కొరతతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు ట్యాంక్ నుంచి నిరంతరం నీరు వృథాగా పోవడం ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి నిదర్శనంగా మారిందని గ్రామ ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులైన వాటర్‌మాన్‌తో పాటు నిర్లక్ష్యం వహిస్తున్న మిషన్ భగీరథ ఏఈపై కఠిన చర్యలు తీసుకోవాలని తపస్పల్లి గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# పాలెంలో కనుల పండుగగా వెంకన్న రథోత్సవం...





నాగర్ కర్నూల్ టౌన్/**ఆకాంక్ష జనవరి 26:** నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలసిన శ్రీ అల్మేరల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి (పాలెం వెంకన్న స్వామి) బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథసప్తమి సందర్భంగా నిర్వహించిన రథోత్సవం భక్తజనుల హృదయాలను పరవశింపజేసింది. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం తెల్లవారుజామున వరకు కొనసాగిన ఈ రథోత్సవం కనుల పండుగగా నిలిచింది. దేవాలయ ప్రాంగణం నుంచి ప్రారంభమైన తేరు ఉత్సవమూర్తులతో పాటు పాలెం ప్రధాన వీధుల గుండా భక్తిశ్రద్ధలతో సాగింది.గ్రామస్తులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు వేలాదిగా స్వామివారి దర్శనానికి హాజరయ్యారు. హరిదాసుల నామస్మరణలు, భజనల నడుమ రథం ముందుకు సాగగా భక్తుల జయజయధ్వానాలతో పాలెం గ్రామం మార్మోగింది. స్వామివారికి మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు తులాభారంలో పాల్గొని ముడుపులు సమర్పించారు. స్వామివారి కీర్తిని గానం చేస్తూ ప్రత్యేక భజనలు నిర్వహించడంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి.ఆలయ ఆవరణలో వేద మూర్తులైన బ్రాహ్మణులు ప్రత్యేక హోమ పూజలు నిర్వహించగా, అనంతరం స్వామివారికి పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ మాజీ చైర్మన్ జున్నా శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్నప్రసాద పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మనుసాని విష్ణుమూర్తి, కార్య నిర్వహణ అధికారి సిహెచ్ రంగారావు, ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజాచార్యులు, గ్రామ సర్పంచ్ బోనాసి రామకృష్ణ,మాజీ మండలాధ్యక్షులు పి. శ్రీనివాస్ గౌడ్, పాలెం ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పోలీస్ సిబ్బంది, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు, భక్తులు వేలాదిగా పాల్గొని రథోత్సవాన్ని విజయవంతం చేశారు.

# నకిలీ హెచ్‌టీ పత్తి విత్తనాల దందాపై పోలీసుల ఉక్కుపాదం



నారాయణపేట/**ఆకాంక్ష జనవరి 26:** జిల్లాలో రైతులను మోసం చేస్తూ నకిలీ హెచ్‌టీ పత్తి విత్తనాలను అక్రమంగా విక్రయిస్తున్న వారిపై నారాయణపేట జిల్లా పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. సోమవారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు.నారాయణపేట మండలం బండగొండ గ్రామం, కొత్తపల్లి మండలం భూనీడ్ గ్రామాల్లో జిల్లా పోలీస్ టాస్క్‌ఫోర్స్ ప్రత్యేక బృందం, స్థానిక పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి సంయుక్త దాడులు నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ దాడుల్లో సుమారు రూ. కోటి విలువైన 10 టన్నుల నకిలీ హెచ్‌టీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.కొత్తపల్లి మండలం భూనీడ్ గ్రామానికి చెందిన వి. బాలకృష్ణ నాయుడు, శశివర్ధన్ నాయుడు (తండ్రికొడుకు) ఇళ్ల నుంచి ఈ నకిలీ విత్తనాలను పట్టుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు, మద్దూరు పోలీస్ స్టేషన్‌లో మరో కేసు నమోదు చేసినట్లు చెప్పారు. బాలకృష్ణ నాయుడు గతంలో మద్దూరు, నర్వ, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇదే తరహా నేరాలకు పాల్పడ్డట్టు విచారణలో వెల్లడైందని, ఆ కేసులన్నీ ప్రస్తుతం కోర్టుల్లో విచారణలో ఉన్నాయని ఎస్పీ వివరించారు. రైతులను మోసం చేసే నకిలీ విత్తనాల వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రైతులు ప్యాకింగ్ లేని, అనుమానాస్పద విత్తనాలను కొనుగోలు చేయవద్దని సూచించారు. నకిలీ విత్తనాల వ్యాపారం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ మాట్లాడుతూ, పట్టుకున్న నకిలీ పత్తి విత్తనాలు సుమారు మూడు మండలాల్లో పంటలు వేసేంత పరిమాణంలో ఉన్నాయని తెలిపారు. రైతులు గుర్తింపు పొందిన ఫర్టిలైజర్ దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా బిల్ తీసుకోవాలని, లాట్ నెంబర్ ఉన్న విత్తనాలనే కొనుగోలు చేయాలని సూచించారు.ఈ కేసును విజయవంతంగా ఛేదించిన ప్రత్యేక పోలీసు బృందం, వ్యవసాయ శాఖ అధికారులను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అభినందించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...





నాగర్‌కర్నూల్/**ఆకాంక్ష జనవరి 26:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి. ఉషారాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2047 నాటికి భారత్ వికసిత దేశంగా నిలవాలంటే వైద్య రంగం కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. మానవ ఆరోగ్య ఆయుష్షును సగటున 80 సంవత్సరాలకు పెంచే లక్ష్యంతో ప్రతి వైద్యుడు, నర్సింగ్ సిబ్బంది అంకితభావంతో సేవలందించాలని పిలుపునిచ్చారు.ప్రతి రోగికి వైద్యుడే కనిపించే దేవుడని పేర్కొన్న డాక్టర్ ఉషారాణి, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉన్న వనరులతో మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. గణతంత్ర దినోత్సవం దేశభక్తిని, బాధ్యతను గుర్తు చేసే పర్వమని పేర్కొంటూ, ఈ వేడుకలను ప్రతి సంవత్సరం మరింత ఉత్సాహంగా నిర్వహించాలని అన్నారు.వికసిత భారత్ లక్ష్య సాధనలో వైద్య రంగం కీలకంగా నిలవాలంటే క్షేత్రస్థాయిలో పనిచేసే వైద్యులు, నర్సింగ్ అధికారులు, ఇతర సిబ్బంది సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచే దిశగా అందరూ తమ వంతు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు నిరంతరంగా ఉత్తమ సేవలు అందిస్తున్న వైద్యులు, నర్సింగ్ అధికారులు, అన్ని క్యాడర్ల సిబ్బందిని గుర్తించి పురస్కారాలు అందజేశారు. అలాగే నర్సింగ్ అధికారులకు నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వి. శేఖర్, సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ రవిశంకర్, డాక్టర్లు హనుమంతరావు, శైలజ, శాంతి, సిరాజోద్దీన్, ఏడి వసంత్ కుమార్, శ్రీకాంత్, దశరథం, శకుంతల, సహేద, శంకర్, ఏఓ రామచంద్రయ్య, గాలిబ్‌తో పాటు అన్ని విభాగాల అధిపతులు, వైద్యులు, నర్సింగ్ అధికారి ఆనంద్, యాదగిరి, నర్సింగ్ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బాదేపల్లి ZPHS బాలుర పాఠశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...

## హాజరైన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి....



జడ్చర్ల/**ఆకాంక్ష జనవరి 26:** మహబూబ్?నగర్ జిల్లా జడ్చర్ల మున్సిపాలిటీలోని బాదేపల్లి జెడ్పీ హైస్కూల్ (బాలుర) పాఠశాలలో సోమవారం 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పాఠశాలలోని ఎన్?సీసీ విద్యార్థులు నిర్వహించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం వంటి జాతీయ పర్వదినాన్ని విద్యార్థుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యే సమాజ అభివృద్ధికి పునాది అని, విద్యారంగ బలోపేతమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. జడ్చర్ల నియోజకవర్గంలో విద్యా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.జడ్చర్ల నియోజకవర్గానికి మంజూరైన ట్రిబుల్ ఐటీ కళాశాల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ కళాశాలను సుమారు మూడు విడతలుగా రూ.600 కోట్ల వ్యయంతో నిర్మించనున్నట్లు వెల్లడించారు. ట్రిబుల్ ఐటీ మంజూరుకు మహబూబ్?నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి గారి సహకారం ప్రశంసనీయమని అన్నారు.అలాగే ఎంపీ శ్రీమతి డీకే అరుణమ్మ గారి కృషితో మహబూబ్?నగర్ జిల్లాకు నవోదయ విద్యాలయం మంజూరైందని, దానిని జడ్చర్ల నియోజకవర్గంలోని పెద్దయిపల్లి సమీపంలో రూ.45 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని మౌలిక వసతులు అందించాలనే లక్ష్యంతో రూ.200 కోట్లతో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్'ను నిర్మించనున్నట్లు చెప్పారు.బాదేపల్లి జెడ్పీ హైస్కూల్?లో గతంలో విద్యా ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోయినా, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 2023కు ముందు కేవలం 51 శాతం ఉత్తీర్ణత మాత్రమే ఉండగా, ప్రస్తుతం అది 91 శాతానికి పెరిగిందని చెప్పారు. ఇది ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల శ్రమ ఫలితమని ప్రశంసించారు. వచ్చే విద్యా సంవత్సరంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా విద్యార్థులు మరింత పట్టుదలతో చదవాలని సూచించారు.జడ్చర్ల నియోజక వర్గంలోని విద్యార్థులు ట్రిబుల్ ఐటీ కళాశాలలో సీట్లు సాధించేలా ప్రత్యేక కోచింగ్ సదుపాయం కల్పిస్తానని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గారు హామీ ఇచ్చారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యలో వెనుకబడకుండా అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింహులు, ఏఎంసీ చైర్?పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# సింగరేణి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది...

## ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్..





గోదావరిఖని/**ఆకాంక్ష జనవరి 26:**దేశానికి వెలుగులను అందిస్తున్న సింగరేణి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆర్జీ1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ స్పష్టం చేశారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం గోదావరిఖనిలోని ఆర్జీ1 జీఎం కార్యాలయం సమీపంలోని జవహర్‌లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో గణతంత్ర వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. ఎస్ అండ్ పిసి, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు, సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు, వివిధ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన మార్చ్‌పాస్ట్ పరేడ్‌ను జీఎం గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం గాలిలోకి మూడురంగుల బెలూన్లను ఎగురవేశారు.ఈ సందర్భంగా జీఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన సింగరేణీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, యూనియన్ నాయకులు, పుర ప్రముఖులందరికీ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వరంగ బొగ్గు సంస్థలలో సింగరేణి దేశంలోనే ఉత్తమ సంస్థగా నిలవడం ఉద్యోగుల సమిష్టి కృషి ఫలితమని అన్నారు. దేశ పారిశ్రామిక ప్రగతిలో, ముఖ్యంగా దక్షిణ భారత దేశానికి వెలుగునివ్వడంలో సింగరేణీ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.202526 ఆర్థిక సంవత్సరానికి గాను సింగరేణి సంస్థకు నిర్దేశించిన 72 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి సంబంధించి ఇప్పటివరకు 49.38 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధించగా, లక్ష్యానికి గాను 41.84 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 85 శాతం లక్ష్యాన్ని చేరుకున్నామని తెలిపారు. ఆర్జీవన్ పరిధిలో 89 శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించామని వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణ అభివృద్ధి పనులలో భాగంగా చౌరస్తాలో నిర్మించ తలపెట్టిన షాపింగ్ కాంప్లెక్స్ పనులు ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నాయని, త్వరలోనే పూర్తి చేసి ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే కాంట్రాక్ట్ ఉద్యోగుల కోసం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌తో సంప్రదింపులు జరిపి ఖాతాదారులకు రూ.30 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించామని చెప్పారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించేందుకు కూడా సంస్థ చర్యలు చేపట్టిందన్నారు.అనంతరం ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన బానోత్ బాస్కర్ రావు, పి. చంద్రయ్య, యండి అబ్దుల్ రహీం, బత్తుల సంపత్ కుమార్, తోడేటి సుధాకర్, తాటి మల్లేశం, కాటం రాజిరెడ్డి, కుక్కల రాజేష్‌లను జీఎం చేతుల మీదుగా సన్మానించి బహుమతులు అందజేశారు. బెస్ట్ ఆఫీసర్‌గా సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, బెస్ట్ సింగరేణియన్‌గా ఓసీఫైవ్ ఫిట్టర్ సి. రాఘవ రెడ్డిని ఎంపిక చేసి కొత్తగూడెంకు పంపించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సీఎంఓఐ అధ్యక్షుడు బి. మల్లేష్, ఎస్ఓటు జీఎం చంద్రశేఖర్, ఏరియా ఇంజనీర్ రామమోహనరావు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు నాగేశ్వర్ రావు, డీసీఎంఓ, డాక్టర్ అంబిక, ఆంజనేయులు, చిలుక శ్రీనివాస్, డి. రమేష్, సాయి ప్రసాద్, జితేందర్ సింగ్, వరప్రసాద్, కుమారస్వామి, ధనలక్ష్మి భాయి, పైడిశ్వర్, రమేష్, రవీందర్ రెడ్డి, బ్రహ్మాజీ రావు, లక్ష్మి రాజు, మోహన్ రావు, రమేష్ బాబు, సుదీర్ జక్కుల్‌వార్, సురేష్, సీనియర్ హనుమంత రావు, సేవా సెక్రటరీ బీనా సింగ్, లేడీస్ క్లబ్ సెక్రటరీ శిరిషతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..

## జాతీయ జెండా ఎగురవేసిన పిట్టల నరేష్ ముదిరాజ్...



ఉప్పల్/ఆకాంక్ష, **ఆకాంక్ష జనవరి 26:** భారత 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉప్పల్ నియోజక వర్గంలోని చిల్కానగర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పిట్టల నరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, స్వేచ్ఛలను కాపాడుకుంటూ అవినీతిరహిత పాలనతోనే నిజమైన ప్రజాస్వామ్యం బలపడుతుందని అన్నారు. దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని, రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి జగదీష్ ముదిరాజ్, జల్లి మోహన్, గుడి మధుసూదన్ రెడ్డి, కొంపెల్లి రవీందర్ ముదిరాజ్, పల్లె నర్సింగ్ రావు, ఈరెల్లి రవీందర్ రెడ్డి, ఆకిటి బాల్ రెడ్డి, వీబీ నర్సింహా, సకినాల ప్రసాద్ నేత, శనిగరం తిరుమలేష్, ప్రతాప్ రెడ్డి గిరెడ్డి, జనార్దన్ రెడ్డి, బండి శ్రీను, బైలిక మహేందర్, పంగ సత్యనారాయణ ముదిరాజ్, మొగిలిపాక రాంచందర్, రవీందర్ గౌడ్, డి. పురుషోత్తం, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే యువజన నాయకులు పాలమాకుల సురేష్, గంధమల్ల బాలరాజు, కల్వల సంతోష్, మేకల జీవన్, బొబ్బల నవీన్ రెడ్డి, పొట్ట వినోద్, యాసరేని నరేష్, ప్రజాపతి కొలని సంతోష్ రెడ్డి, సీతారాజు యాదవ్, కిరణ్ ముదిరాజ్, కల్వల సురేష్ ముదిరాజ్, జిల్లెల ప్రవీణ్, నర్సింగ్ రావు, ఆకాష్, తవిటి అరుణ్, దాచేపల్లి సాయి గుప్త, శివ కుమార్ గుప్త, తవిటి రాజు, కట్ట వీరారెడ్డి, బర్తాకుల బాబు తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ పతావిష్కరణ...



ఉప్పల్/**ఆకాంక్ష జనవరి 26:** 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్‌లో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని పలు ప్రాంతాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ముందుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం చిల్కానగర్ చౌరస్తాలోని కార్పొరేటర్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.తదుపరి డివిజన్ పరిధిలోని బీరప్పగడ్డ లైబ్రరీ, రామాలయం వెనుక ప్రాంతం, సౌత్ ప్రశాంత్ నగర్, ఇందిరానగర్ కాలనీ, అంబేద్కర్ నగర్ ప్రభుత్వ పాఠశాల, సాయిరాం నగర్ కాలనీ, చిల్కానగర్ గుట్టపై, జాహిద్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎంజీఆర్ఐ వద్ద స్ట్రీట్ వెండర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. జాతీయ ఐక్యత, దేశభక్తి భావాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలు సాగాయి.

## ఉప్పల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...



ఉప్పల్/**ఆకాంక్ష జనవరి 26:** ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా సమీపంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకొని, రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమానత్వం వంటి విలువలే భారత రాజ్యాంగానికి పునాదులని, వాటిని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆగి రెడ్డి, తాఫిక్, బొపనపల్లి సుధాకర్ రెడ్డి, అంజయ్య గుప్తా, బజార్ జగన్నాథ్ గౌడ్, ఈగ అంజన్న, బాకారం లక్ష్మణ్, తెల్కల మోహన్ రెడ్డి, రఫీక్, జలీల్ పాషా, తుమ్మల దేవిరెడ్డి, కొంపల్లి బాలరాజు, ఆకిటి అఘారెడ్డి, భాస్కర్ రెడ్డి, భూత్కూర్ మధన్ గౌడ్, ఖజా మౌలానా, సుంకు శేఖర్ రెడ్డి, చింతకింది శ్రీనివాస్, అన్వార్ పాషా, నాగూర్ బాషా, పీరంబీ, సుశీల, గీత, సుజాత, సుద్దమ్మ, మల్లికార్జున్, తిరుపతి, వీరేష్, ప్రశాంత్ రెడ్డి, పాస్తం శ్రీరాములు, తుర్పటి జంగయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు.అలాగే పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు హాజరై గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

## కొమురవెల్లిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ..



కొమురవెల్లి/**ఆకాంక్ష జనవరి 26:** కొమురవెల్లి మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రజలందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించిందని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం కార్మికులు, యువత, పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, జనగామ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా కొనసాగాయి.

## పెద్దపల్లి జిల్లాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...

### పలు ప్రాంతాల్లో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే విజయరమణ రావు...



పెద్దపల్లిటౌన్/ **ఆకాంక్ష జనవరి 26:** పెద్దపల్లి జిల్లాలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేసి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.తదనంతరం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహం సమీపంలో,పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయం, రిక్రియేషన్ క్లబ్, జెండా చౌరస్తా, తిలక్ నగర్, పెద్ద మసీదు పరిసర ప్రాంతం, రాంపల్లి డబుల్ బెడ్ రూమ్ సముదాయం తదితర ప్రాంతాల్లో స్థానిక నాయకులతో కలిసి జాతీయ జెండాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, ఆర్డీవో, తహసీల్దార్లు, పోలీస్ అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశభక్తి నినాదాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి.

## ప్రెస్ క్లబ్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...



పెద్దపల్లి/**ఆకాంక్ష జనవరి 26:** గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నారాయణదాస్ అశోక్, ప్రధాన కార్యదర్శి పోగుల విజయ్‌లు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం 1950 జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చిందని గుర్తు చేశారు. గణతంత్ర దినోత్సవం దేశంలో కుల, మత భేదాలకు అతీతంగా అందరూ ఐక్యతతో జరుపుకునే జాతీయ పండగగా పేర్కొన్నారు. స్వతంత్ర సమరయోధుల త్యాగాలు, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ చేసిన అపూర్వ కృషిని స్మరించారు. భారత రాజ్యాంగ విశిష్టత, ప్రజాస్వామ్య విలువలు, పౌర హక్కులు, బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారుడు చింతకింది చంద్రమౌళి, కోశాధికారి వీరమల్ల విద్యాసాగర్ రావు, ఉపాధ్యక్షులు ఈదునూరి జైపాల్, కొండా లింగమూర్తి, సంయుక్త కార్యదర్శి కొమిరిశెట్టి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు ముత్యాల కృష్ణమూర్తి, అడిచర్ల రమేష్, కొలిపాక కృష్ణ, చేగొండ ్వికుమార్‌తో పాటు పలువురు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ సూపర్వైజర్ ఆరిఫ్...




నాగర్ కర్నూల్/**ఆకాంక్ష జనవరి 26:** క్షయ వ్యాధి నిర్మూలనలో విశేష ప్రతిభ కనబరిచిన ఆరిఫ్ ఖాన్ ను జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సోమవారం ప్రశంసా పత్రం అందజేశారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట టిబి యూనిట్లో ట్రీట్మెంట్ సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నారు. అచ్చంపేటలో టీబి నిర్మూలన కోసం ప్రత్యేక శిబిరాల నిర్వహించడం, వ్యాధి గుర్తించబడిన వారికి సకాలంలో మందులు అందించి, వారి నుండి ఇతరులకు వ్యాధి వ్యాప్తి చెందకుండా, వైద్య ఆరోగ్య విజ్ఞానాన్ని ప్రజలకు తెలియజేస్తూ ఆరిఫ్ వ్యాధిని అరికట్టడంలో కృతకృత్యులయ్యారు. అలాగే అచ్చంపేట నియోజకవర్గం అటవీ ప్రాంతం కావడంతో, అడవుల్లో నివసించే చెంచులకు ప్రత్యేకమైన శిబిరాల నిర్వహించి మందులు అందించారు. టీబీ నివారణ కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్న సూపర్వైజర్ ను అధికారులు ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేశారు.జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి, శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అవార్డుకు ఎంపిక చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి నాయక్, క్షయ నిర్మూలన ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రఫిక్ లకు ఆరిఫ్ కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ రఫీక్, రిపోర్టింగ్ ఆఫీసర్ మిన్హాజ్,సుంకోజు శ్రీనివాసులు, శరత్ బాబు, ముక్తార్, గౌరీ శంకర్,సాయిబాబు లు అభినందనలు తెలియజేశారు.

# చివరి లబ్ధిదారుడి వరకూ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం...

### గణతంత్ర వేడుకల్లో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష....





పెద్దపల్లి/**ఆకాంక్ష జనవరి 26:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ ప్రాంగణంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతో కలిసి పాల్గొని పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమగ్ర సందేశాన్ని కలెక్టర్ వెల్లడించారు.అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ అభివృద్ధి ఫలాలు చివరి లబ్ధిదారుడి వరకూ చేరాలనే సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తోందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించాలనే ఉద్దేశంతో జిల్లాలో నూతనంగా 24,603 రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. దీని ద్వారా అదనంగా 86,734 మంది పేదలు రేషన్ ద్వారా సన్నబియ్యం పొందుతున్నారని పేర్కొన్నారు. ఖరీఫ్ 202425 సీజన్‌కు సంబంధించి సీఎంఆర్ రైస్ డెలివరీని 100 శాతం పూర్తి చేసి పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే తొలి స్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు.వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించేందుకు ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పునఃప్రారంభించిందని, జిల్లాలో 61 మంది రైతులను ఎంపిక చేసి 23 లక్షల 36 వేల రూపాయల సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. అలాగే 46,507 మంది రైతుల నుంచి 3,10,450 మెట్రిక్ టన్నుల సన్నవడ్లు కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో 137 కోట్ల 81 లక్షల రూపాయల బోనస్ జమ చేసినట్లు వివరించారు. ఆయిల్‌పామ్ సాగు విస్తరణలో భాగంగా కోటి 68 లక్షల రూపాయల సబ్సిడీతో 3,180 ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంట విస్తరించామని తెలిపారు.మహాలక్ష్మీ పథకం కింద జిల్లాలోని 1,18,781 మంది లబ్ధిదారులకు 9,30,027 గ్యాస్ సిలిండర్లను 26 కోట్ల 31 లక్షల రూపాయల సబ్సిడీతో ఒక్క సిలిండర్‌ను 500 రూపాయలకే అందించామని కలెక్టర్ పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడం ద్వారా జిల్లాలో 169 కోట్ల 29 లక్షల రూపాయల వరకు ఆదా జరిగిందని తెలిపారు. నిరుపేదలకు 6,166 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, ప్రతి వారం నిర్మాణ పురోగతిని బట్టి నిధులు విడుదల చేస్తున్నామని చెప్పారు.గృహజ్యోతి పథకం కింద జిల్లాలో 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగిస్తున్న 1,34,896 కుటుంబాలకు 111 కోట్ల 55 లక్షల రూపాయల సబ్సిడీతో జీరో బిల్లులు జారీ చేసినట్లు వెల్లడించారు. టీజీ రెడ్కో ఆధ్వర్యంలో మంథని, నంది మేడారం, శ్రీరాంపూర్, అప్పన్నపేట ప్రాంతాల్లో 12 కోట్ల రూపాయల వ్యయంతో ఒక్కోటి 1 మెగావాట్ సామర్థ్యం గల సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యం" అనే మహాత్మాగాంధీ భావనను ఆచరణలోకి తెస్తూ 202526 ఆర్థిక సంవత్సరంలో నరేగా పథకం కింద జిల్లాలో 66 కోట్ల 63 లక్షల రూపాయలు ఖర్చు చేసి 45,695 కుటుంబాలకు ఉపాధి కల్పించామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని 7,716 స్వశక్తి సంఘాలకు 477 కోట్ల 86 లక్షల రూపాయల బ్యాంకు లింకేజ్ రుణాలు అందించామని, వడ్డీ లేని రుణాల పథకం కింద 8 కోట్ల 48 లక్షల రూపాయలు విడుదల చేసినట్లు తెలిపారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు పెద్దపల్లి రంగంపల్లి వద్ద వీహబ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వ్యాపార నిర్వహణపై శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం విప్లవాత్మక చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద జిల్లాలో 91 కోట్ల 14 లక్షల రూపాయలు ఖర్చు చేసి 37,053 మంది రోగులకు శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు చెప్పారు. గోదావరిఖని ఆసుపత్రిలో 23 కోట్ల 75 లక్షల రూపాయలతో నిర్మించిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్, నంది మేడారంలో 5 కోట్ల 75 లక్షలతో నిర్మించిన 30 పడకల ఆసుపత్రి పనులు పూర్తయ్యాయని తెలిపారు. జిల్లా కేంద్రంలో 51 కోట్ల రూపాయలతో 100 పడకల ఆసుపత్రి, మంథనిలో 22 కోట్లతో 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు.డీఎంఎఫ్‌టీ నిధులతో ఆర్ అండ్ బీ శాఖ ద్వారా 187 కోట్ల 23 లక్షల రూపాయలతో 18 కొత్త రహదారులు, 119 కోట్లతో కునారం ఆర్‌ఓబీ, గోదావరిఖనిలో 160 కోట్ల 30 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న 350 పడకల ఆసుపత్రి భవన పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. 202526 సంవత్సరంలో 18 జాబ్ మేళాలు నిర్వహించి 290 మంది యువతకు ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు కల్పించినట్లు కలెక్టర్ వెల్లడించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 16 కోట్ల 77 లక్షల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామని, 41 లక్షల రూపాయలతో 468 పాఠశాలలకు గ్యాస్ సిలిండర్లు, స్టవ్‌లు పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు. గ్రామ పంచాయతీలకు విజయవంతంగా ఎన్నికలు నిర్వహించి, నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు పంచాయతీ పరిపాలనపై ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీపీ రాంరెడ్డి, అదనపు కలెక్టర్లు జే. అరుణశ్రీ, డి. వేణు, పెద్దపల్లి ఆర్డీవో బి. గంగయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రగతిలో చేనేత కార్మికుల పాత్ర మరువలేనిది...దాసరి ఉష



పెద్దపల్లి/**ఆకాంక్ష జనవరి 26:** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షురాలు దాసరి ఉష పెద్దపల్లి పద్మశాలి సంఘ భవనంలోను, అమర్‌నగర్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్దను జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మహనీయులకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలోనే కాకుండా దేశ ప్రగతిలో కూడా చేనేత కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని పేర్కొన్నారు. 1930లో పూర్ణ స్వరాజ్ ప్రకటించిన నాటి నుంచి నేటి వరకు పద్మశాలీలు దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి వెన్నుముకగా నిలిచారని గుర్తుచేశారు. బ్రిటిష్ వస్త్రాలను బహిష్కరించి స్వదేశీ చేనేత వస్త్రాలను ధరించి ఉద్యమించిన పద్మశాలి సోదరుల సాహసం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుందని అన్నారు.తెలంగాణ ఉద్యమకారుడు, ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దాసరి ఉష పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే వచ్చే ఫిబ్రవరి 16న బాపూజీ విగ్రహం పెద్దపల్లి జిల్లాకు రాబోతున్నట్లు ఆమె వెల్లడించారు. విగ్రహ ప్రతిష్టాపన కోసం త్వరలోనే ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, అనువైన స్థలాన్ని ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు. పద్మశాలీలందరూ ఐక్యమత్యంతో నిలిచి రాజకీయ, సామాజిక రంగాల్లో రాణించాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్, వైస్ ప్రెసిడెంట్ కొండి సతీష్, మహిళా కన్వీనర్ సిరవేన స్వప్న, మండల కన్వీనర్లు రాజేందర్, సలేంద్ర కొమురయ్య, రమేష్, మాలిక్, రాజుకుమార్, పద్మశాలి సంఘం నేతలు ఆడెపు సుధాకర్, శ్రీనివాస్, రవి, లక్ష్మీనారాయణ, ధనంజయ, భూమేష్, అలువాల రాజేందర్‌తో పాటు పలువురు బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### టీఎన్‌పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో

## గణతంత్ర దినోత్సవ వేడుకలు...

### ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు....




హనుమకొండ/**ఆకాంక్ష జనవరి 26:** హనుమకొండ జిల్లా నక్కలగుట్టలోని తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీఎన్‌పీడీసీఎల్) కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందించిన ఉద్యోగులను సంస్థ యాజమాన్యం ఘనంగా సత్కరించింది. సేవల నాణ్యత, పనితీరులో విశేష ప్రగతి సాధించినందుకు గోదావరిఖని ఏడీఈ వెంకటేశ్వర్లుకు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. విద్యుత్ వినియోగదారులకు సమర్థవంతమైన సేవలు అందించడంలో ఆయన చూపిన నిబద్ధత, కృషి ప్రశంసనీయమని ఈ సందర్భంగా సీఎండీ పేర్కొన్నారు.వెంకన్న'గా సుపరిచితులైన ఏడీఈ వెంకటేశ్వర్లు ప్రశంసా పత్రం అందుకోవడం పట్ల సంస్థ ఉద్యోగులు, సహచరులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ పురస్కారం మరింత ఉత్సాహంతో ప్రజాసేవకు ప్రేరణనిస్తుందని వారు పేర్కొన్నారు.

## ఐపిఎం లో ఘనగా రిపబ్లిక్ డే వేడుకలు..

### జెండాను ఎగురవేసిన డైరెక్టర్ డాక్టర్ శివ లీల...



హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 26:** ఐపిఎం లో 77 వ రిపబ్లిక్ డే వేడుకలు ఘనగా జరిగాయి. ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ శివ లీల జెండాను ఎగురవేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ ప్రజలందరూ సమానత్వ భావనతో జీవిస్తూ, రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, భారత సమాజం ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమం లో పరిపాలన అధికారి అనిల్ కుమార్, తెలంగాణ ప్రాంతీయ సిబ్బంది సంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రైస్ చాట్ అధ్యక్షుడు షేక్ మెహబూబ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఔర్ నవీన్ కుమార్, సయ్యద్ అక్రమ్. అష్వాక్ హుస్సేన్ యాకూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌లో ఆదివాసీలు, ముస్లింల హక్కుల ఉల్లంఘన...

### ఐక్య రాజ్య సమితి కమిటీ నివేదిక....

న్యూఢిల్లీ/**ఆకాంక్ష జనవరి 26:** ఇండియాలో ఇంతకుముందెన్నడూ లేనంతగా మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతున్నదని ఐక్య రాజ్య సమితి జాతి వివక్ష నిర్మూలన కమిటీ (సీఈఆర్‌డీ) ఆరోపించింది. ఛత్తీస్‌గఢ్‌లోని ఆదివాసీలు, అస్సాంలోని బెంగాలీ మాట్లాడే ముస్లింలు, అడవుల్లో నివసించే గిరిజనుల హత్యలు, అరెస్టులు, బలవంతపు తరలింపులు, భూమి హక్కుల నిరాకరణలను ఉదాహరణగా చూపించింది. జాతి వివక్ష ధోరణితో భద్రత, పౌరసత్వం విధానాలను అమలు చేస్తున్నారని, అంతర్జాతీయ చట్టాల ప్రకారం ఇది దారుణమైన ఉల్లంఘన అని తెలిపింది.ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి ఈ నెల 19న లేఖ రాసింది. ప్రభుత్వేతర సాయుధ దళాలను 2026 మార్చి నాటికి నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, దీనివల్ల ఆదివాసీలపై తీవ్రమైన హింస జరుగుతున్నదని తెలిపింది. భద్రతా దళాల కార్యకలాపాల్లో సామాన్యులతోపాటు 500 మంది ఆదివాసీలను హత్య చేశారని పేర్కొన్నది. 2021-2025 మధ్య కాలంలో గ్రామాలు, వ్యవసాయ భూములు, అటవీ ప్రాంతాల్లో గగనతలం నుంచి బాంబులు వేశారని పేర్కొన్నది.

## రాజ్యాంగమే సర్వోన్నతం.. పార్లమెంటు కాదు...

### కొలీజియంను న్యాయమూర్తులే కాపాడుకోవాలి...

### సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ ఉజ్జల్ భూయాన్...



పుణే/**ఆకాంక్ష జనవరి 26:** న్యాయ వ్యవస్థలోని కొలీజియం వ్యవస్థలో కార్యనిర్వాహక వ్యవస్థ జోక్యం చేసుకోవడాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ శనివారం తీవ్రంగా విమర్శించారు. హైకోర్టు జడ్జిల బదిలీలకు సంబంధించిన నిర్ణయాల స్వతంత్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన పుణేలో జీవీ పండిట్ స్మారకోపన్యాసంలో మాట్లాడుతూ ఇటీవల మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అతుల్ శ్రీధరన్‌ను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయడాన్ని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఆయనను బదిలీ చేసినట్లు విశ్రాంత సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ వెల్లడించిన సంగతి తెలిసిందే.జస్టిస్ భూయాన్ మాట్లాడుతూ, ఈ విషయాన్ని బయటపెట్టడమంటే, రాజ్యాంగపరంగా స్వతంత్ర న్యాయ ప్రక్రియ అయిన ఈ ప్రక్రియలో కార్యనిర్వాహక విభాగం జోక్యం చేసుకున్నట్లు స్పష్టంగా అంగీకరించడమేనని చెప్పారు. ఇటువంటి బదిలీలకు ప్రాతిపదిక ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వానికి అసౌకర్యంగా ఉండే ఆదేశాలను జారీ చేసినంత మాత్రానికి జడ్జిని ఒక హైకోర్టు నుంచి వేరొక హైకోర్టుకు ఎందుకు బదిలీ చేయాలని ప్రశ్నించారు. ఇటువంటి చర్యలు న్యాయ వ్యవస్థ స్వతంత్రత మూలాలను దెబ్బతీస్తాయని హెచ్చరించారు. “న్యాయ వ్యవస్థ స్వతంత్రతను ఇది ప్రభావితం చేయదా? కొలీజియం వ్యవస్థ సమగ్రతకు హానికరం కాదా? ఈ పరిస్థితి చాలా దురదృష్టకరం, వ్యవస్థకు తీవ్ర ఆందోళనకరం” అని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ న్యాయమూర్తులు కొలీజియం ప్రక్రియను కాపాడుకోవాలన్నారు.

### రాజ్యాంగమే సర్వోన్నతం....

న్యాయ వ్యవస్థ ఎదుర్కొంటున్న అంతర్గత సవాళ్లను ప్రస్తావిస్తూ, అందరు వ్యక్తుల మాదిరిగానే న్యాయమూర్తులకు కూడా వ్యక్తిగత రాజకీయ లేదా సైద్ధాంతిక అభిప్రాయాలు ఉంటాయన్నారు. న్యాయపరమైన ఫలితాలను ఈ అభిప్రాయాలు నిర్ణయించకూడదని చెప్పారు. ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు జడ్జిని బదిలీ చేసినట్లు కొలీజియం తీర్మానాల్లోనే రాసినపుడు, న్యాయ పరమైన ప్రక్రియలో ఇబ్బందికర జోక్యాన్ని బాహాటంగా వెల్లడిస్తున్నదన్నారు. హైకోర్టు న్యాయమూర్తుల బదిలీలు లేదా నియామకాల్లో కేంద్ర ప్రభుత్వానికి ప్రమేయం ఉండకూడదని చెప్పారు. ఇండియాలో రాజ్యాంగమే సర్వోన్నతమైనదని, పార్లమెంటు కాదని తెలిపారు. మరోవైపు, జస్టిస్ శ్రీధరన్ స్వతంత్ర న్యాయమూర్తిగా పేరు తెచ్చుకున్నారు. 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన కర్నల్ సోఫియా ఖురేషీపై బీజేపీ మంత్రి విజయ్ షా చేసిన వ్యాఖ్యలపై జస్టిస్ శ్రీధరన్ స్వీయ విచారణకు చేపట్టారు.

### రాజధాని అమరావతిలో

## తొలిసారి రిపబ్లిక్ డే వేడుకలు....



అమరావతి/**ఆకాంక్ష జనవరి 26:** ఏపీలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. రాజధాని అమరావతిలో తొలిసారి రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు. హైకోర్టు సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైదానంలో ఈ వేడుకలు చేపట్టారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు, ఇతర అధికారులతో పాటు రాజధాని రైతులు కూడా పాల్గొన్నారు.అనంతరం పరేడ్‌లో పాల్గొన్న11 దళాల నుంచి గవర్నర్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా రాష్ట్ర ప్రగతిని చాటేలా 22 శకటాలను ప్రదర్శించారు.

# జామ్.. జామ్ ట్రాఫిక్ జామ్..

## అప్పుడే కిక్కిరిసిపోతున్నా మేడారం దారులు..



వరంగల్ **ఆకాంక్ష జనవరి 26:** మేడారం దారులు అప్పుడే కిక్కిరిసిపోతున్నాయి. భక్తులకు ఏ చిన్న అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని సర్కార్ పేర్కొన్నదంతా ఉత్తదేనని ట్రాఫిక్ ఆచరణ చూస్తే తెలుస్తుందనే భక్తులు ఉదహరిస్తున్నారు. జాతర ఇంకా ప్రారంభమే కాలేదు. ఆర్టీసీ నడిపే 4వేల బస్సులు, అంతకు పదింతలు ప్రైవేట్ వాహనాలు మేడారం బాట పట్టేందుకు సిద్ధం అవుతున్నాయి. వరంగల్ ములుగు రోడ్ నుంచి ములుగు దాకా, ములుగు నుంచి తాడ్వాయి వయా పస్రా దాకా ఇప్పుడే ట్రాఫిక్ జామ్ అవుతున్నది. మరోవైపు సంక్రాంతి సంబురాలకు టోల్ ఎత్తేసిన రేవంత్ సర్కార్ మేడారం జాతరకు వెళ్లే భక్తులకూ ఎత్తివేయాలనే డిమాండ్ వ్యక్తం అవుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా టోల్‌ప్లాజాల విషయం ఏమోకానీ కనీసం ములుగు జిల్లా జవహర్‌నగర్‌ని టోల్‌ప్లాజాలో జాతర వరకు టోల్ ఎత్తివేయాలని భక్తులు కోరుతున్నారు. టోల్‌ప్లాజా వద్ద వాహనాలు నిలిచిపోవటం ట్రాఫిక్ జామ్‌కు కారణం అవుతున్నది.

# మేడారంలో తల్లుల గద్దెలమీది నుంచి ప్రాంగణంపై హెలికాప్టర్ చక్కర్లు....

## జాతర నిర్వహణలో శాఖల మధ్య సమన్వయలోపం....



వరంగల్,/**ఆకాంక్ష జనవరి 26:** మేడారంలో గద్దెల ప్రాంగణంపై హెలికాప్టర్ చక్కర్లు వద్దని దేవాదాయ శాఖ వారించినా వినని దయనీయస్థితి నెలకొన్నది. మేడారం జాతర నిర్వహణలో శాఖల మధ్య సమన్వయలోపానికి హెలీకాప్టర్ రైడ్ మచ్చుతునకగా నిలిచింది. మేడారంలో 2016 నుంచి హెలీకాప్టర్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. అప్పటి నుంచి మేడారంలోని సమక్క-సారలమ్మ గద్దెల ప్రాంగణం, చిలుకలగుట్టపైకి వెళ్లకూడదని మేడారం వడ్డెలు (పూజారులు), ఆదివాసీ ప్రతినిధులు ఉన్నతాధికారులకు విన్నవించారు. ఈసారి ఆ ఆనవాయితీ తప్పిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. హనుమకొండ, ములుగు జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర పర్యాటకశాఖ 'తంబీ హెలీసంస్థ'తో చేసుకున్న ఒప్పందంలో భాగంగా గురువారం నుంచి ఈ నెల 31 భక్తుల సేవలో రెండు హెలీకాప్టర్లు అందుబాటులోకి తెచ్చారు. హెలీరైడ్ ద్వారా మేడారం జాతర పరిసరాలను గగన వీక్షణ చేస్తున్నారు. గద్దెల ప్రాంగణం, చిలుకలగుట్ట పై నుంచి హెలీకాప్టర్ చక్కర్లు కొట్టొద్దని ఎంత వారించినా వినడంలేదని ఆదివాసీలు, పూజారులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. తల్లుల గద్దెలమీది నుంచి ఆ హెలీకాప్టర్ చక్కర్లు కొట్టొద్దని చెప్పండి' అని దేవాదాయ శాఖ అధికారులు 'సెట్'లో పలుమార్లు చెప్పినా ఫలితం లేకుండా పోతున్నది.

# మెదక్ జిల్లా శివ్వంపేటలో గణతంత్ర దినోత్సవ వేడుకలపై వివాదం...



మెదక్/**ఆకాంక్ష జనవరి 26:** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం వివాదాస్పదంగా మారింది. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. అయితే ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఎవరూ హాజరు కాకపోవడం తీవ్ర చర్చకు దారి తీసింది. జెండా ఆవిష్కరణ అనంతరం విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని అధికారుల తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులను ఆహ్వానించకుండానే, గ్రామస్తులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండానే కేవలం అధికారులే జాతీయ జెండాను ఎగురవేయడం తమను అవమానించినట్లుగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవాన్ని సంప్రదాయబద్ధంగా డప్పు చప్పుడుతో, ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని గ్రామస్తులు గుర్తు చేశారు. అలాంటి కార్యక్రమాన్ని ఈసారి గ్రామ ప్రజలను పిలవకుండానే నిర్వహించడం సరికాదని వారు మండిపడ్డారు. గణతంత్ర దినోత్సవం కేవలం అధికారిక కార్యక్రమం మాత్రమే కాదని, ఇది ప్రజల పండుగ అని గ్రామస్తులు స్పష్టం చేశారు.అధికారుల నిర్లక్ష్య ధోరణిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన గ్రామస్తులు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి స్పష్టత ఇవ్వాలని కూడా వారు కోరుతున్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఎస్సైపైకి దూసుకొచ్చిన కారు...



రంగారెడ్డి/**ఆకాంక్ష జనవరి 26:** రంగారెడ్డి జిల్లా యాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి సంచలన ఘటన చోటుచేసుకుంది. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల నుంచి తప్పించుకునేందుకు ఓ కారు డ్రైవర్ పోలీసులపైకి దూసుకెళ్లి బీభత్సం సృష్టించాడు. కారును ఆపాలని సూచించిన ఎస్సైను ఢీకొట్టిన దుండగుడు, అతడిని కార్ బ్యానెట్‌పైనే అరకిలోమీటర్ మేర ఈడ్చుకెళ్లడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే, యాచారం పట్టణ బస్టాండ్ సమీపంలో ఆదివారం రాత్రి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో వేగంగా వస్తున్న ఓ కారును ఆపాలని పోలీసులు సంకేతాలు ఇచ్చారు. అయితే డ్రైవర్ కారును ఆపకుండా ముందుకు దూసుకెళ్లాడు. పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు ఎస్సై మధు కారుకు అడ్డంగా వెళ్లగా, సదరు వ్యక్తి ఏమాత్రం తగ్గకుండా కారుతో ఆయనను ఢీకొట్టి ముందుకు వెళ్లిపోయాడు.కారు ఢీకొనడంతో ఎస్సై మధు బ్యానెట్‌పై పడిపోయాడు. అయినప్పటికీ డ్రైవర్ కారును ఆపకుండా అరకిలోమీటర్ వరకు అలాగే వేగంగా తీసుకెళ్లాడు. ఈ క్రమంలో మరో బైక్‌ను ఢీకొనడంతో ప్రమాదం మరింత తీవ్రతరమైంది. బైక్‌పై వెళ్తున్న వెంకట్ రెడ్డి, ఆయన కోడలు దివ్య, మనుమడు గాయపడ్డారు. దివ్యకు చేయి విరిగినట్లు పోలీసులు తెలిపారు.యాచారం పట్టణం దాటిన తర్వాత కారు వేగం కొంత తగ్గడంతో ఎస్సై మధు బ్యానెట్‌పై నుంచి దూకి ప్రాణాలు దక్కించుకున్నారు. ఘటన అనంతరం పరారైన కారును యాచారం పోలీసుల సమాచారం మేరకు ఇబ్రహీంపట్నం సమీపంలోని ఖానాపూర్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు.కారును నడిపిన వ్యక్తిని కోహెడకు చెందిన శ్రీకర్‌గా గుర్తించగా, అతనితో పాటు ఉన్న మరో వ్యక్తిని హయత్‌నగర్‌కు చెందిన నితిన్‌గా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు యాచారం పోలీసులు తెలిపారు. పోలీసులపై దాడి చేయడమే కాకుండా ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించిన ఈ ఘటనపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ మోసాలకు విసిగి బీఆర్ఎస్‌లో చేరిన మంచిర్యాల కాంగ్రెస్ నాయకులు



మంచిర్యాల/**ఆకాంక్ష జనవరి 26:** కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాలకు విసిగిపోయిన మంచిర్యాల పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు సమక్షంలో 55వ డివిజన్‌కు చెందిన మాజీ కౌన్సిలర్ పోరెడ్డి రాజు, 49వ డివిజన్‌కు చెందిన అబ్దుల్ సత్తార్, 13వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు లింగమూర్తి తమ అనుచరులతో కలిసి భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ నూతనంగా చేరిన నాయకులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ, కాంగ్రెస్‌పై ప్రజలకు పూర్తిగా విసుకు వచ్చిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి కేవలం అధికారాన్ని అడ్డుపెట్టుకొని నియంతలా పాలన సాగిస్తోందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినప్పటికీ ప్రజలకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. పట్టణంలో కాంగ్రెస్ అగ్ర నాయకుల అనుచరులు చేస్తున్న దాడులు, బెదిరింపులు, అక్రమ సెటిల్‌మెంట్ల కారణంగా కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యుడు ప్రేమ్ సాగర్ రావుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, టీడీజీకేఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటీన్లు కావాలంటే నాన్ వెజ్ తినాల్సిన పనిలేదు..



హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 26:** మన శరీరానికి ప్రోటీన్ చాలా అవసరం. కండరాల నిర్మాణంలో, జుట్టు ఆరోగ్యానికి, కణాల మరమ్మత్తుకు, రోగనిరోధక శక్తికి మద్దతు ఇవ్వడంలో, హార్మోన్ల తయారీకి ఇలా అనేక రకాలుగా ప్రోటీన్ మనకు అవసరమవుతుంది. చికెన్ బ్రెస్ట్, గుడ్లు, చేపలు వంటి ఆహారాల్లో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. అయితే శాకాహారులకు మాత్రం ప్రోటీన్ ను తీసుకోవడం ఎల్లప్పుడూ ఒక సవాలే అని చెప్పవచ్చు. కానీ శాకాహారులు కూడా ప్రోటీన్ ను తీసుకునే విషయంలో రాజీ పడాల్సిన అవసరం లేదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ప్రోటీన్ కలిగిన మొక్క ఆధారిత ఆహారాలు మన శరీరానికి రెట్టింపు ప్రయోజనాలను అందిస్తాయని వైద్యులు తెలియజేస్తున్నారు. మొక్క ఆధారిత ప్రోటీన్ వనరులను తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. పేగుల ఆరోగ్యంతో పాటు గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.

### పచ్చి బఠానీలను తింటే..

శరీరానికి ప్రోటీన్ ను అందించే సరైన వనరులను ఎంచుకోవడం ద్వారం ప్రోటీన్ అవసరాలను తీర్చుకోవడంతో పాటు మైక్రోబయోమ్ ను కూడా పోషించవచ్చు. మొక్క ఆధారిత ఆహారాలను తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన పోషకాలను కూడా అందించవచ్చు. అంతేకాకుండా ఇవి ఫైటోన్యూట్రియెంట్లు, యాంటీ ఆక్సిడెంట్లను కూడా కలిగి ఉంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల మొత్తం శరీర ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. మన శరీరానికి ప్రోటీన్ ను అందించే కొన్ని మొక్క ఆధారిత ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. శాకాహారులు పచ్చిబఠాణీలను తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన ప్రోటీన్ ను పొందవచ్చు. అరకప్పు పచ్చిబఠాణీని తీసుకోవడం వల్ల 5 గ్రాముల ప్రోటీన్ ను పొందవచ్చు. అలాగే వీటిలో విటమిన్ కె, ఫైబర్, జింక్ వంటి పోషకాలు కూడా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియకు కూడా ఎంతో మేలు కలుగుతుంది. కూరలు, ఫ్రైడ్ రైస్ వంటి వాటిల్లో పచ్చిబఠాణీని చేర్చడం వల్ల రుచితో పాటు ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చు.

### సోయాబీన్స్ కూడా..

అలాగే సోయాబీన్స్ లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. అరకప్పు సోయాబీన్స్ గింజల్లో 9 గ్రాముల ప్రోటీన్, 4 గ్రాముల ఫైబర్ ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల పొట్ట ఆరోగ్యం మెరుగుపడుతుంది. సోయాబీన్స్ ఐసోఫ్లేవోన్ లను కలిగి ఉంటుంది. కనుక వీటిని తీసుకోవడం వల్ల బిఫిడో బాక్టీరియా, లాక్టోబాసిల్లస్ వంటి మేలు చేసే బ్యాక్టీరియా శాతం పెరుగుతుంది. అంతేకాకుండా సోయాబీన్స్ ను తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా తగ్గుతాయని వైద్యులు తెలియజేస్తున్నారు. ఒక కప్పు ఓట్స్ లో 10గ్రాముల ప్రోటీన్, 8 గ్రాముల ఫైబర్ ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయి. జీర్ణవ్యవస్థకు కూడా ఇవి ఎంతో మేలు చేస్తాయి.

### ఇతర ఆహారాలు..

అదే విధంగా శాకాహారులు సోయాబీన్స్ తో తయారు చేసిన టెంపేను కూడా తీసుకోవచ్చు. 100గ్రాముల టెంపేలో 19గ్రాముల ప్రోటీన్, 6 గ్రాముల ఫైబర్ ఉంటాయి. దీన్ని పులియబెట్టి తయారు చేస్తారు కనుక పేగు ఆరోగ్యానికి దోహదపడుతుంది. అదే విధంగా కాయధాన్యాలను తీసుకోవడం ద్వారా కూడా మనం తగినంత ప్రోటీన్ ను పొందవచ్చు. కేవలం అరకప్పు కాయధాన్యాల్లో 9గ్రాముల ప్రోటీన్, 8 గ్రాముల ఫైబర్ ఉంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరానికి కావల్సిన ఇతర పోషకాలు కూడా లభిస్తాయి. ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల శాకాహారులు కూడా తగినంత ప్రోటీన్ ను పొందవచ్చు. అంతేకాకుండా వీటిని తీసుకోవడం వల్ల జీర్ణ ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు శరీర ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలుగుతుందని పోషకాహార వైద్యులు తెలియజేస్తున్నారు.

# సిపిఐ (యం -యల్) ప్రతిఘటన పార్టీ నుండి షాపురం గోపి అలియాస్ మధు బహిష్కరణ...

నిజామాబాద్/**ఆకాంక్ష జనవరి 26:** సిపిఐ (యం -యల్) ప్రతిఘటన పార్టీ నుండి నిజామాబాద్ జిల్లా కార్యదర్శి షాపురం గోపి అలియాస్ మధు ని బహిష్కరించినట్లు సిపిఐ యం -యల్ ప్రతిఘటన పార్టీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. మా పార్టీ సిపిఐ యం -యల్ ప్రతిఘటన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నిర్మించిన రాజకీయ, సిద్ధాంతాల పైన ఆధారపడి పనిచేస్తుంది. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రచించిన డాక్యుమెంట్లకు అనుగుణంగా ఆచరణలో పెట్టి పార్టీని అభివృద్ధి చేయడం జరుగుతుంది.పార్టీ నిర్మాణానికి, పార్టీ పద్ధతులకు, పార్టీ క్రమశిక్షణ నైతిక విలువలకు కట్టుబడని వారిని ఉపేక్షించేది లేదు. తాగుబోతులకు, వ్యభిచారులకు పార్టీలో చోటు లేదు. విప్లవ పార్టీని తాగుబోతుల సంఘంగా మార్చడానికి షాపురం గోపి అలియాస్ మధు తీవ్రంగా ప్రయత్నం చేశాడు. నైతిక విలువలు లేని వారు ఎంతో కాలం పార్టీలో పని చేయలేరు. సిపిఐ ఎంఎల్ ప్రతిఘటన రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ టి. మధుసూదన్ రాజ్ బ్రతికున్న కాలంలో నిజామాబాద్ జిల్లాలో పార్టీని విస్తరింప చేయడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి కానీ సరైన శక్తులు ఆ జిల్లాలో దొరకలేదు, కామ్రేడ్ వినోద్ అన్న నాయకత్వంలో 2000 సంవత్సరంలో నిజామాబాద్ జిల్లాలో పార్టీని రద్దు చేయడం జరిగింది. దీనికి ప్రధాన కారణం అరాచకత్వం. అప్పటినుండి ఇప్పటిదాకా ఆ నిజామాబాద్ జిల్లాలో మా పార్టీ సిపిఐ యం -యల్ ప్రతిఘటన ఉనికి లేదు గత రెండు సంవత్సరాల క్రితం



షాపురం గోపి అలియాస్ మధు, బోనుగుల లలిత మరియు ఎస్.కె సైదులు మా పార్టీ సిపిఐ యం -యల్ ప్రతిఘటనలో చేరారు. వీరు పార్టీ నిర్మాణానికి కట్టుబడి పని చేయడం లేదు. వీరు అరాచక వాదులు, వీరికి నైతిక విలువలు లేవు. మొత్తం మందుకు బానిసలు. కేవలం వీరు ప్రతిఘటన పార్టీ పేరు చెప్పుకొని వసూళ్లకు పాల్పడుతున్నారు. వీరిని ఎన్నోసార్లు మందలించడం జరిగింది. షాపురం గోపి అలియాస్ మధుకు కనీస రాజకీయ అవగాహన, రాజకీయ పరిజ్ఞానం లేదు. ఇతన్ని ఎన్నోసార్లు తన విధానాన్ని మార్చుకోమని చెప్పడం జరిగింది. వాస్తవంగా నిజామాబాద్ జిల్లాలో పార్టీ జిల్లా కమిటీ లేదు. పార్టీని మభ్యపెట్టి వసూళ్లకు పాల్పడుతున్నాడు. మధు ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు గాని పార్టీ కమిటీలు గాని లేవు కేవలం పత్రికా ప్రకటనలకు పరిమితమయ్యాడు. "మార్క్సిజం"స్వచ్ఛతను కాపాడుకుంటుంది అది చెడును విసర్జిస్తుంది" కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి లైను ను భ్రష్టు పట్టించడానికి ఇటువంటి భిన్నమైన, పార్టీకి వ్యతిరేకమైన ప్రకటనలు వస్తూ ఉంటాయి. ఇది మా పార్టీకి కొత్త కాదు. రాజ్యానికి అనుకూలమైన ప్రకటనలను లంపెంగ్ సెక్షన్ కు నాయకత్వం వహిస్తున్న షాపురం గోపి అలియాస్ మధు ఇవ్వడాన్ని మా పార్టీ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఇటువంటివారిని ప్రజలు, విప్లవకారులు, సానుభూతి పరులు, ప్రజాస్వామిక వాదులు నమ్మరాదని మా పార్టీ సిపిఐ యం -యల్ ప్రతిఘటన పార్టీ విజ్ఞప్తి చేసింది.

# చరిత్ర సృష్టించింది స్టార్ మా "పొదరిళ్లు పెళ్లి రిసెప్షన్...

## హైదరాబాద్‌లో అదిరిపోయిన ప్రజాదరణ...

హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 26:** హైదరాబాద్‌లో ఇప్పటివరకు ఎప్పుడూ చూడని విధంగా ఒక అద్భుతమైన టెలివిజన్ వేడుకను స్టార్ మా నిర్వహించింది. స్టార్ మా బ్లాక్‌బస్టర్ సీరియల్ "పొదరిళ్లు" పెళ్లి రిసెప్షన్ ఈవెంట్ ఒక గొప్ప ప్రజా పండుగగా మారి, భారీ సంఖ్యలో అభిమానులను ఆకర్షించింది. వేలాది మంది అభిమానులు తమ అభిమాన టీవీ నటులను ఒకే వేదికపై చూడటానికి తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని ఘన విజయంగా నిలిపారు.నటీనటులు వేదికపై అడుగుపెట్టిన క్షణం నుంచే ప్రాంగణమంతా హర్షధ్వానాలు, చప్పట్లు, కేకలతో మారుమోగింది. ప్రతిరోజూ తెరపై తమ హృదయాలను గెలుచుకుంటున్న పాత్రలను ప్రత్యక్షంగా చూసి, వారు కలిసి వేడుకలు జరుపుకోవడం, ప్రేక్షకులతో మమేకమవడం చూసి ప్రేక్షకులు అమితానందానికి లోనయ్యారు.వవ సందర్భంగా స్టార్ హీరో నిరూపమ్ (డాక్టర్ బాబు) మాట్లాడుతూ టెలివిజన్‌ను కేవలం స్క్రీన్‌కే పరిమితం చేయకుండా, నేరుగా ప్రజల హృదయాల్లోకి తీసుకెళ్లడంలో స్టార్ మా మరోసారి తాము తెలుగు నంబర్ వన్ ఎంటర్‌టైన్‌మెంట్ ఛానల్ అని నిరూపించింది. ఇంత భారీ ప్రజాదరణ, స్పందన లభించడం ఈ ఈవెంట్‌ను టీవీ ఈవెంట్ల చరిత్రలో ఒక మైలురాయిగా నిలిపింది. ప్రేక్షకుల భాగస్వామ్యం, భారీ స్థాయి వినోద కార్యక్రమాలకు ఇది ఒక కొత్త ప్రమాణాన్ని ఏర్పరిచింది."స్టార్ మా యాంకర్ ప్రదీప్ మాచిరాజు మాట్లాడుతూ"స్టార్ మా టెలివిజన్ శక్తిని, ప్రేక్షకులకు తమ అభిమాన కళాకారులతో ఉన్న భావోద్వేగ అనుబంధాన్ని ఈ ఈవెంట్ చాటిచెప్పింది. కుటుంబాలు, మహిళలు, యువత, పిల్లలు భారీ సంఖ్యలో హాజరై ఈ సాయంత్రాన్ని నిజమైన వినోద, ఐక్యత పండుగగా మార్చారు."నటి ఆమని మాట్లాడుతూ వాతావరణం పూర్తిగా



విద్యుత్‌భరితంగా మారింది. అభిమానులు తమ అభిమాన నటుల పేర్లు ఆగకుండా నినాదాలు చేస్తూ కనిపించారు. చాలామంది తమ ఫోన్లలో ప్రతి క్షణాన్ని చిత్రీకరిస్తూ, దీనిని 'జీవితంలో ఒక్కసారే దొరికే అనుభవంగా అభివర్ణించారు."బుల్లి తెర మెగా స్టార్ ప్రభాకర్ మాట్లాడుతూ అద్భుతమైన ప్రదర్శనలు, భావోద్వేగ క్షణాలు, సరదా పరస్పర చర్యలు, అభిమానులతో ప్రత్యేక అనుసంధానం ఈ ఈవెంట్‌లో కనిపించాయి. ఇది తెలుగు టెలివిజన్ చరిత్రలో ఒక బెంచ్‌మార్క్ ఈవెంట్‌గా నిలిచింది .స్టార్ మా "పొదరిళ్లు" గ్రాండ్ రిసెప్షన్‌లో ఎక్స్‌ప్రెస్ హరి, గుండె నిండా గుడిగంటలు బాలు, చక్రి, మహాలక్ష్మి తదితర స్టార్ మా నటీనటులు పాల్గొని ఈ వేడుకను మరింత ఘనంగా మార్చారు.

# గణతంత్ర వేడుకల్లో అపశృతి...

## జెండాకు అమర్చిన కర్ర అకస్మాత్తుగా విరిగిపడి ఒక వ్యక్తికి గాయాలు...

నారాయణపేట/**ఆకాంక్ష జనవరి 26:** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నారాయణపేట జిల్లా మక్తల్‌లో అపశృతి చోటుచేసుకుంది. మక్తల్ తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుండగా జెండాకు అమర్చిన కర్ర అకస్మాత్తుగా విరిగిపడి ఒక వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ ఘటనతో అక్కడ క్షణకాలం గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.వివరాల్లోకి వెళ్తే గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం 9.30 గంటలకు మక్తల్ తహసీల్దార్ కార్యాలయంలో అధికారికంగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ సతీష్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సమయంలో జెండాకు అమర్చిన కర్ర ఒక్కసారిగా విరిగి కిందపడింది. ఆ కర్ర అక్కడే ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన నాగేందర్ అనే వ్యక్తి కాలి మీద పడటంతో ఆయనకు గాయాలయ్యాయి.గాయపడిన నాగేందర్‌ను వెంటనే స్థానిక ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ సంఘటనలో తీవ్ర ప్రమాదం తప్పిందని, మరింత పెద్ద అపశృతి



జరగకుండా తృటిలో తప్పించుకున్నామని అక్కడ ఉన్నవారు తెలిపారు.కాగా, ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి వాకిటి శ్రీహరి కూడా అదే సమయంలో వేదిక సమీపంలో ఉండటంతో, ఆయనకు ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. జాతీయ పండుగ రోజున ఇటువంటి నిర్లక్ష్య ఘటన జరగడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం, ఏర్పాట్లలో అధికారుల నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని ఆరోపించారు. జాతీయ వేడుకల నిర్వహణలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com